http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

గురువారం 26 సెప్టెంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# మరింత దూకుడు

- ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- మూసీ ఆక్రమణలపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు
- జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ





## గోడ దూకిన ఎమ్మెల్యేలు అటో.. ఇటో పరిస్థితి

### తెలంగాణలో మరోసారి ఫిరాయింపుల రాజకీయం రచ్చరేపుతోంది

హైదరాబాద్

ఎన్నికల సమయం వచ్చిందంటే చాలు.. నేతల గోడ దూకుళ్ళు సర్వసాధారణం.. ఈ తంతు ఎన్నికలు పూర్తై, ఫలితాలు వచ్చిన తర్వాత కూడా అడపా దడపా జరుగుతూనే ఉంటాయి. ప్రస్తుత రోజుల్లో అయితే.. ఈ వ్యవహారాన్ని జనాలు సైతం చాలా లైట్‌గా తీసుకుంటున్నారు. కానీ గోడదూకిన ఎమ్మెల్యేలు? అటో, ఇటో తెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడటం ఏదైతే ఉందో? అదేఇప్పుడు తెలంగాణ రాజకీయాల్ని నిప్పుల కుంపటిలా ఉడికిస్తోంది. కండువా మార్చి, ప్రభుత్వంలో కీలక పదవి దక్కించుకున్న ఆ జంపింగ్ ఎమ్మెల్యేకి.. తాను ఏ పక్షాన ఉన్నానో కూడా చెప్పుకునే పొజిషన్ లేకుండా పోయిందట. తెలంగాణలో మరోసారి ఫిరాయింపుల రాజకీయం రచ్చరేపుతోంది. ఇటీవల జరిగిన సీఎల్పీ భేటీలో? శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యక్షమవడంతో.. ఈ వ్యవహారం మరోసారి - మిగతా3లో

## మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి



- తెలంగాణ అభివృద్ధిలో యువతది కీలక పాత్ర
- 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసినా నిరుద్యోగ సమస్య పోదు
- ప్రతి సంవత్సరం 3 లక్షల మంది పట్టాలు తీసుకొని బయటకు వస్తున్నారు
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడినట్లు వెల్లడి
- బ్యాంకులు, బీమా రంగాల్లో చాలా ఉద్యోగాలు ఉన్నాయని వెల్లడి
- ఇంజనీరింగ్ కాలేజీలకు రేవంత్ వార్నింగ్
- గత పాలకుల్లో కొందరికి ఉన్న స్కిల్స్ అలాంటివి మరి..
- సమాజం అప్రమత్తం కావాలి
- ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా.. అమ్ముతున్నా సమాచారం అందించాలి

హైదరాబాద్

ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య సమసిపోదని, కాబట్టి నిరుద్యోగ యువత డిమాండ్ - సప్లయ్ సూత్రాన్ని గుర్తుంచుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మాసాబ్‌ట్యాంక్‌లో బీఎఫ్‌ఎస్‌ఐను (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సురెన్స్) స్కిల్ ప్రోగ్రాం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా నిరుద్యోగ సమస్య తీరిపోదన్నారు. దీని తీవ్రతను తమ ప్రభుత్వం గుర్తించిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత పాత్ర పోషించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. - మిగతా3లో



## ఫిర్ ఏక్ బార్ బీజేపీ సర్కార్

- జనం నాడి ఇదేనన్న మోదీ
- కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోతోంది
- బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది
- ాంగ్రెస్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ అవినీతి, ఆశ్రిత పక్షపాతం తప్పనిసరి
- దేశంలో అవినీతికి జన్మ స్థానమైనది కాంగ్రెస్ పార్టీ

## ప్రధాని, రాష్ట్రపతి హిందువులు కాదు..

- జ్యోతిర్‌మఠ్ శంకరాచార్య సంచలన వ్యాఖ్యలు
- అందుకనే దేశంలో గోవధ కొనసాగుతోందని ఆరోపణ
- యూపీ నుంచే అత్యధికంగా గొడ్డుమాంసం ఎగుమతి అవుతోందని ఆవేదన
- తిరుమల లడ్డూ వివాదంపై శంకరాచార్య విచారం



## ఏడాదిలోగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తాం



- పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తాం
- ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం
- నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు

నాగర్‌కర్నూల్/హైదరాబాద్

ఈ సంవత్సరంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన అంజనగిరి రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన - మిగతా3లో



## రైతులకు బీజేపీ ద్రోహం చేసింది

- బీజేపీ సర్కారుపై హర్యానా రైతులకు నమ్మకం పోయింది
- కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- మూడు వ్యవసాయ సాగుచట్టాల రద్దు తర్వాత కేంద్రం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- రైతుల జీవనంపై బీజేపీకి ఉన్న విజన్ ఏమిటో వివరించాలి
- '2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయి..?

## ప్రభుత్వానికి కనీసం మానవత్వం ఉందా?


- మూసి నది కోసం పాకిస్తాన్ కంపెనీనా...
- హైడ్రా కూల్చి వేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నది
- హైడ్రా బాధితులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా తెలంగాణ భవన్‌కు రండి
- న్యాయపరంగా, మీకు మేము అండగా నిలుస్తం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విచక్షణారహితంగా నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న వైనంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైడ్రా కూల్చి వేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకుంటాం అంటే కూడా సమయం ఇవ్వకుండా అధికారులు మెడలు పట్టి బైటికి నెట్టేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. చిన్న పిల్లల కళ్లముందే వాళ్ల తల్లిదండ్రులు పెట్రోల్ పోసుకుంటే.. వేదశ్రీ అనే చిన్న పాప ఆ బాధను చెప్తుంటే - మిగతా3లో

# కావాలనే నెయ్యి కల్తీ చేశారు





**డెహ్రాడూన్ :** తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు కల్తీ అనేది హిందువుల విశ్వాసాలపై జరిగిన దాడిగా ఉత్తరాఖండ్‌లోని జ్యోతిష్ పీఠాధిపతి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి ఆరోపించారు. ఈ కల్తీ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని అవిముక్తేశ్వరానంద్ సరస్వతి డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్‌లోని జ్యోతిష్ పీఠాధిపతి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి చేపట్టిన దేశ వ్యాప్త గురు రక్ష యాత్ర ప్రస్తుతం బిహార్‌లోని పాట్నాలో కొనసాగుతోంది. లడ్డు వివాదంపై స్పందించిన పీఠాధిపతి పూర్తి స్థాయి విచారణకు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో కోట్ల మంది హిందువుల విశ్వాసాలు దెబ్బతిన్నాయన్నారు. ఇది పూర్తిగా హిందూ విశ్వాసాలపై జరిగిన దాడిగా అవిముక్తేశ్వరానంద్ ఆరోపించారు. ఇదొక ఉద్దేశ్య పూర్వక కుట్రగా ఆయన అభివర్ణించారు. హిందూ సమాజం పట్ల జరిగిన అమానుష ఘటనగా చెప్పారు. దీన్ని కేవలం ఒక వివాదంగా మాత్రమే చూడకూడదన అంతకు మించిన విషయమని పీఠాధిపతి అభిప్రాయపడ్డారు. 1857లో ఒక మంగల్ పాండే పంది కొవ్వుతో ఉన్న కాట్రిడ్జ్‌ను నోటితో ఓపెన్ చేయని ఘటన దేశంలో ఓ పెను విప్లవాన్ని సృష్టించిందన్నారు. ఇప్పుడు మాత్రం అదే పదార్థాన్ని కోట్ల మంది హిందువుల నోళ్లలోకి పంపారని ఆయన దుయ్యబట్టారు. దేశంలో గోహత్యలపై కూడా అవిముక్తేశ్వరానంద్ సరస్వతి ఆందోళన వ్యక్తం చేశారు. గోహత్యపై దేశ వ్యాప్తంగా నిషేధం విధించేలా చట్టం రావాలని డిమాండ్ చేశారు. దేశంలో రోజురోజుకూ గోమాంసం ఎగుమతులు పెరిగి పోవడం బాధను కలిగిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఒకవైపు దేశ ప్రధాని ఆయన నివాసంలో లేగదూడలతో నెమళ్లతో ఆడుకుంటూ ఉంటారు. మరోవైపు గోమాంసం ఎగుమతులు కూడా స్వేచ్ఛగా జరిగి పోతుంటాయని అవిమక్తేశ్వరానంద్ విమర్శించారు. ఈ అంశంలో రాజకీయ నాయకుల నుంచి తమకు ఏ విధమైన ఎక్స్‌పెక్టేషన్స్ లేవన్నారు. వాళ్లు హిందూ సమాజం ఉన్నతి గురించి ఎప్పుడూ ఆలోచించరని మండిపడ్డారు. రాజకీయ నాయకులు అందరూ రాజకీయ వ్యవస్థలోకి వెళ్లిన తర్వాత కేవలం సెక్యులర్‌గా మాత్రమే ఉంటామంటూ ప్రమాణాలు చేస్తుంటారన్నారు. హిందూ సమాజమే ఈ దిశగా చైతన్యవంతమై గోవులను కాపాడుకో వాల్సి ఉందన్నారు. క్యాస్ట్ బేస్డ్ సెన్సెస్‌పై తనకు ఏ విధమైన వ్యతిరేకత లేదన్న ఆయన ఆ విషయం మాత్రం రాజకీయం చేయడం నచ్చలేదన్నారు. కులగణన చేపట్టి వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని తాము కూడా కోరుకుంటామని అవిముక్తేశ్వరానంద్ సరస్వతి చెప్పారు. సెప్టెంబర్ 18న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటనతో తిరుమల లడ్డూ కల్తీ గురించి దేశవ్యాప్తంగా తెలిసింది. ఆ తర్వాత రోజే అందుకు సంబంధించిన ఆధారాలు తెలుగుదేశం పార్టీ బయటపెట్టగా రాజకీయ వివాదం మొదలైంది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఐజీ స్థాయి అధికారితో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్ కూడా వేసింది. సుప్రీం కోర్టులోనూ వైకాపా నేతలు ఈ ఘటనకు సంబంధించి పిల్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ఆవు నెయ్యిని రాగితో, పంది కొవ్వు ఆయిల్‌ను బంగారంతో పోల్చుతూ వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి

## తల్లిపై అత్యాచారానికి పాల్పడిన కుమారుడు..

# జీవిత ఖైదు విధించిన కోర్టు



**లక్నో:** ఒక కుమారుడు తన తల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన కోర్టు నిందితుడికి జీవితకాల జైలు శిక్ష విధించింది. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గత ఏడాది జనవరి 16న 38 ఏళ్ల వ్యక్తి పశువులకు మేత కోసమని 60 ఏళ్ల తల్లిని పొలాల వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. తల్లినని, వృద్ధురాలినని ఆమె మొరపెట్టుకున్నప్పటికీ వదిలిపెట్టలేదు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడు. అలాగే ఇంట్లో ప్రతి రాత్రి తనతో కలిసి పడుకోవాలని డిమాండ్ చేశాడు. పదేళ్ల కిందట ఆమె భర్త మరణించాడు. కాగా, స్వగ్రహలోకి వచ్చిన ఆ మహిళ ఇంటికి వచ్చిన తర్వాత ఈ దారుణం గురించి మరో కుమారుడు, మేనల్లుడికి చెప్పింది. దీంతో ఆమె మరో కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో నిందితుడైన ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై ఏడాదిన్నర పాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ కొనసాగింది. తాను ఈ నేరం చేయలేదని, ఆస్తి వివాదం వల్ల తనపై తప్పుడు కేసు పెట్టినట్లు ఆ మహిళ కుమారుడు ఆరోపించాడు. అలాగే అతడి తల్లిపై లైంగిక దాడి జరిగినట్లుగా డాక్టర్ అనుమానం వ్యక్తం చేయలేదని నిందితుడి తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. మరోవైపు నిందితుడు, అతడి తల్లికి మధ్య ఆస్తి వివాదాన్ని రుజువు చేయడానికి డిఫెన్స్ లాయర్ ఎలాంటి సాక్షాలను ప్రవేశపెట్టలేదని కోర్టు తెలిపింది. 'ఆస్తి కోసం తనపై అత్యాచారం చేశాడని ఏ తల్లి కూడా తన కొడుకుపై ఆరోపించదన్నది గమనించాలి' అని పేర్కొంది. అలాగే అత్యాచార బాధితురాలి వాంగ్మూలాన్ని సాధారణంగా ఆమోదించవచ్చన్న సుప్రీంకోర్టు గత తీర్పును కూడా కోర్టు పరిగణలోకి తీసుకున్నది. దోషికి జీవిత ఖైదు, రూ.51,000 జరిమానా విధించింది. నేరపూరిత బెదిరింపులకు పాల్పడినందుకు ఏడాది జైలు శిక్ష, వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ రెండు జైలు శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని కోర్టు ఉత్తర్వులో పేర్కొంది.


### ప్రధాని, రాష్ట్రపతి హిందువులు కాదు..



జ్యోతిర్‌మఠ్ శంకరాచార్య అవిముక్తేశ్వరానంద సరస్వతి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హిందువులు కాదని, కాబట్టే దేశంలో ఇప్పటికీ గోహత్య కొనసాగుతోందని పేర్కొన్నారు. గతంలో అయోధ్య రామాలయం విషయంలోనూ ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. నిర్మాణమే పూర్తికాని రామాలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ పూజలు ఏమిటని ప్రశ్నించి అప్పట్లో వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. తాజాగా, మరోమారు అలాంటి వ్యాఖ్యలే చేశారు. ప్రధాని, రాష్ట్రపతి అసలు హిందువులే కాదని, ఇప్పటి వరకు అత్యున్నత పదవులు అధిష్ఠించిన వారెవరూ హిందువులు కాదని సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో గోహత్య కొనసాగుతుండడానికి అదే కారణమని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో మహంత్ యోగి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ గొడ్డుమాంసం ఎగుమతులు ఆ రాష్ట్రం నుంచే అత్యధికంగా ఉన్నాయని తెలిపారు. తిరుమల లడ్డూ వివాదంపై స్పందిస్తూ గొడ్డుమాంసం కలిగి ఉన్న ప్రసాదాన్ని కోట్లాదిమంది భక్తులకు పంచడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అది హిందువులను దెబ్బతీసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. దీనిపై త్వరగా దర్యాప్తు పూర్తిచేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం సిద్ధరామయ్యకు పెరుగుతున్న కష్టాలు

**ముడా స్కామ్‌పై లోకాయుక్త విచారణకు కోర్టు ఆదేశం**



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కష్టాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. సుప్రీంకోర్టు అనంతరం బెంగళూరు ప్రత్యేక కోర్టు సైతం విచారణకు ఆదేశించింది. ముడా కేసులో సీఎంపై విచారణకు కర్ణాటక లోకాయుక్త ఆదేశిం చింది. సామాజిక కార్యకర్త అయిన పిటిషన్ స్నేహమయి కృష్ణ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో ప్రైవేటు పిటిషన్ వేశారు. ఆశ్రయించారు. దాంతో కోర్టు విచారణకు ఆదేశించింది. లోకాయుక్త ముడా కుంభకోణంపై విచారణ జరిపి మూడునెలల్లో నివేదిక సమర్పించనున్నారు. పిటిషన్ కృష్ణ తరఫున న్యాయవాది లక్ష్మీ అయ్యంగార్ విలేకరులతో మాట్లాడుతూ కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. లోకాయుక్త విచారణ మొదలయ్యే వరకు వేచి ఉండా లన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేసి విచారణ ప్రారంభిస్తారేమో వేచి చూడాలన్నారు. విచారణ నిష్పక్షికంగా జరుపకోపేతే కేసు విచారణను బదిలీ చేయాలని కోర్టును ఆశ్రయిస్తామన్నారు. మరో న్యాయవాది మాట్లాడుతూ కోర్టు ఆదేశం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. మైసూర్ లోకాయుక్త పరిధిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందన్నారు. లోకాయుక్త పారదర్శకంగా దర్యాప్తు చేసేందుకు సీఎం రాజీనామా చేయాలన్నారు. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి 14 స్థలాలను చట్టవిరుద్ధంగా ముడా కేటాయించిందని ఆరోపణలున్నాయి. తనపై విచారణకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టును పిటిషనర్ స్నేహమయి కృష్ణ ఆశ్రయించగా.. ఈ మేరకు న్యాయమూర్తి విచారణకు ఆదేశించారు.

## కేరళ యువకుడికి ప్రమాదకర క్లేడ్- 1బీ రకం మంకీపాక్స్

**ఇటీవలే యూఏఈ నుంచి వచ్చిన బాధితుడు**

**గత వారమే అతడికి మంకీపాక్స్ నిర్ధారణ**

**తాజాగా స్టెయిన్ రకం గుర్తింపు**

**నిలకడగానే బాధితుడి ఆరోగ్యం**



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి ఇటీవల కేరళలోని మలప్పురం తిరిగొచ్చిన వ్యక్తిలో ప్రమాదకర మంకీపాక్స్ వైరస్‌లోని క్లేడ్1బీ రకాన్ని గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. ఈ రకం స్టెయిన్‌ను సంబంధించి దేశంలో నమోదైన తొలి కేసు ఇదేనని వైద్యులు తెలిపారు. 38 ఏళ్ల బాధితుడిలో వారం రోజుల క్రితమే వైరస్‌ను నిర్ధారించారు. తాజాగా అతడికి సోకింది క్లేడ్-1బీ రకమని తేలింది. కాగా, ఈ నెల 9న విదేశాల నుంచి ఢిల్లీకి వచ్చిన ఓ వ్యక్తిలో క్లేడ్-2 రకం వైరస్‌ను గుర్తించారు. ఇది పశ్చిమాఫ్రికాలో వ్యాప్తిలో ఉంది.

### ప్రపంచంలోనే అతిపెద్దది త్రీగోర్జెన్ డ్యామ్

ప్రపంచంలోనే అతిపెద్దదైన డ్యామ్ చైనాలో ఉంది. చైనాలోని ఈ త్రీ గోర్జెన్ డ్యామ్ భూ గమనాన్నే ప్రభావితం చేస్తోందని, ఇది శ్రేయస్కరం కాదని బ్రిటన్ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల మానవాళికి ముప్పు పొంచి ఉందని బ్రిటన్ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనాలోని యాంగ్జీ నదిపై సుమారు 2.33 కిలో మీటర్ల పొడవు, 181 మీటర్ల ఎత్తులో 2006లో త్రీగోర్జెన్ డ్యామ్ ను నిర్మించారు. ఈ డ్యామ్‌ను 1994లో ప్రారంభించి 2006లో పూర్తి చేశారు. డ్యామ్ నిర్మాణం కోసం 114 పట్టణాలను, 1,680 గ్రామాలను చైనా నేలమట్టం చేసింది. ఈ డ్యామ్ కు మూడు నదుల నుండి నీరు వచ్చి చేరుతుంది. సుమారు పది ట్రిలియన్ గ్యాలన్ల నీరు డ్యామ్‌లో నిల్వ ఉంటోంది. అంత భారీ మొత్తంలో ఒకే చోట నీరు చేరడంతో భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గపోయిందని అప్పట్లో శాస్త్రవేత్తలు లెక్కలతో అంచనా వేశారు. అంతే కాకుండా సూర్యుడి నుంచి భూమి రెండు సెంటీ మీటర్ల మేర దూరం జరిగిందని వెల్లడించారు. ఇది ప్రస్తుతం ఇంకా పెరుగుతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భూమిపై భారీ మొత్తంలో ఏమైనా మార్పులు చోటు చేసుకున్నప్పుడు దాని ప్రభావం భూ గమనంపై పడుతుందని అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా కూడా పదే పదే చెబుతోంది. ప్రపంచంలోనే అతి పెద్దవైన మూడు అణు విద్యుత్ కేంద్రాల ఉత్పత్తికి సమానంగా ఈ డ్యామ్ నుండి 22,500 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ఈ డ్యామ్ లోని నీటి నిల్వ కారణంగా భూమి అడుగున ఒత్తిడి పెరిగి భూకంపాలు సంభవించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### ఫిర్ ఏక్ బార్ బీజేపీ సర్కార్



**సోనిపట్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోతోందని, బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి బీజేపీ సర్కార్ అంటూ హర్యానా ప్రజానీకం ముక్తకంఠంతో చెబుతోందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోనిపట్ జిల్లాలోని రోహ్‌తక్-పానిపట్ హైవే బైపాస్ వెంబడి బుధవారంనాడు ఏర్పాటు చేసిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. గాంధీ కుటుంబంపై ప్రధాని విమర్శలు గుప్పిస్తూ హర్యానాను మధ్యవర్తులు అల్లుళ్లకు కాంగ్రెస్ అప్పగించిందని అన్నారు. కాంగ్రెస్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ అవినీతి, ఆశ్రిత పక్షపాతం తప్పనిసరని, ప్రభుత్వ వ్యవస్థలో అవినీతిని తీసుకువచ్చింది. దేశంలో అవినీతికి జన్మ స్థానమైనది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.

**వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో టాప్ ప్లేస్**


బీజేపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలిచిన రాష్ట్రాల్లో హర్యానా ఒకటని ప్రధాని అన్నారు. పారిశ్రామికీకరణ జరిగినప్పుడు పేదలు, రైతులు, దళితులు ఎక్కువగా ప్రయోజనాలు పొందారని చెప్పారు. హర్యానాను 'మెడల్ ఫ్యాక్టరీ'గా మోదీ అభివర్ణించారు. అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అనేక మెడల్స్ తెచ్చుకుంటున్నారని అభినందించారు. కాగా, 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

### హెూటళ్లలో యజమానుల పేర్లు ప్రదర్శించాలి



**సిమ్లా :** తిరుపతి వెంకన్న ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు తమదైన శైలిలో స్పందిస్తున్నాయి. ఇప్పటికే ఒడిశాలోని పూరీ జగన్నాథ స్వామి ప్రసాదానికి వినియోగిస్తున్న నెయ్యి నాణ్యతను పరీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక పట్టణాలు మథుర, బృందావన్‌లోని స్వీట్ దుకాణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి.. స్వీట్ శాంపిళ్లను పరీక్షించేందుకు ల్యాబ్‌లకు పంపారు. అలాంటి వేళ హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా హెూటళ్లు, తినుబండారాల విక్రయశాలల్లో యజమాని పేరు, ఫోన్ నెంబర్‌తోపాటు అతడి చిరునామా.. తప్పని సరిగా కస్టమర్లకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిమ్లాలో జరిగిన రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తరహాలోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గతంలో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై ఇటీవల అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పటానియా.. ఏడుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో మంత్రులు విక్రమాదిత్య సింగ్‌తోపాటు అనిరుధ్ సింగ్‌లకు సైతం స్థానం కల్పించారు. ఆ కమిటీ సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది. హాకర్లకు గుర్తింపు కార్డుల జారీతో సహా పటిష్టమైన చట్టాలు తీసుకు వస్తున్నట్లు మంత్రి విక్రమాదిత్య సింగ్ ఈ సమావేశ అనంతరం వెల్లడించారు. తిరుపతి లడ్డూ విషయం వివాదాస్పదం కావడంతో.. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లు ఆహార నియంత్రణ చట్టాలను పటిష్టం చేస్తున్న విషయం విధితమే.

### రైతులకు బీజేపీ ద్రోహం చేసింది



త్వరలో హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. బీజేపీ సర్కారుపై హర్యానా ప్రజలు నమ్మకం కోల్పోయారని ఆరోపించింది. మూడు వ్యవసాయ సాగుచట్టాల రద్దు తర్వాత కేంద్రం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించింది. రైతుల జీవనంపై బీజేపీకి ఉన్న విజన్ ఏమిటో వివరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. '2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయి..? వారి డిమాండ్లు తీరుస్తామని ఎక్కడికి వెళ్లారు..? మోదీ సర్కారుపై హర్యానా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారు' అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ విమర్శించారు. రైతులకు బీజేపీ ద్రోహం చేసిందని, వారి గళాన్ని వినిపించేందుకు రైతులు మరోసారి వీధుల్లోకి రావాల్సివచ్చిందని అన్నారు. గళం విప్పిన రైతులపై లాఠీచార్జ్ చేశారని విమర్శించారు. రైతులపై బాష్ప వాయువులు ప్రయోగించారని మండిపడ్డారు. రైతుల సమస్యలను బీజేపీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వారి గౌరవప్రదమైన జీవనం, అభివృద్ధిపై బీజేపీకి ఉన్న విజన్ ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్ కనీస మద్దతు ధరపై చట్టపరమైన హామీ ఇస్తుందన్నారు. రుణ మాఫీతోపాటు 30 రోజుల్లోగా పంట బీమా చెల్లిస్తుందని వెల్లడించారు.

# మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి

-మొదటిపేజీ తరువాయి

మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్‌ఎస్‌ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చొని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని కామెంట్ చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. ఇలా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు రేవంత్ రెడ్డి. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలుకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

పంజాబ్ నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు అక్కడ యువత వ్యసనాలకు బానిస అయ్యి దారుణ పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. సమాజం అప్రమత్తం కావాలని, ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, అమ్ముతున్నా సమాచారం అందించాలని తెలిపారు. కొందరు ప్రజా జీవితంలో ఉన్నవారు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గత పాలకుల్లో కొందరు గొలుసు దొంగతనాలు, డ్రగ్స్ అమ్మడం కూడా స్కిల్స్ అనుకున్నారని.. గత పాలకుల్లో కొందరికి ఉన్న స్కిల్స్ అలాంటివి మరి అంటూ సెటైర్ విసిరారు. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొందరికి కనీసం స్కిల్స్ ఉండటం లేదన్నారు. కొన్ని కళాశాలలో అధ్యాపకులు, సరైన వసతులు ఉండటం లేదన్నారు.

ప్రతి సంవత్సరం 3 లక్షల మంది పట్టాలు తీసుకొని బయటకు వస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడినట్లు తెలిపారు. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని అడుగుతున్నట్లు చెప్పారు. అయినప్పటికీ నిరుద్యోగ యువత డిమాండ్ - సప్లయ్ సూత్రాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. డిగ్రీ చదివే వారు భవిష్యత్తు దిశగా ఆలోచన చేయాలన్నారు.

కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదన్నారు. బ్యాంకులు, బీమా రంగాల్లో చాలా ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ముఖ్యమని తెలిపారు. ఉద్యోగం, ఉపాధి లేకుంటే యువత చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్నారని ఆవేదన చెందారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదని, కొన్ని కాలేజీల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదన్నారు. కాలేజీలను ఇలాగే రన్ చేస్తే వాటి గుర్తింపు రద్దు చేయడానికి కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. చదువుతో పాటు నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉండాలన్నారు.

ప్రభుత్వం తరపున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు.

ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. పంచ వ్యాప్తంగా బీఎఫ్‌ఎస్‌ఐ సెక్టార్‌లోని ఎ, ఎఖా నిపుణులకు భారీ డిమాండ్ ఉంది. గత కొన్నేళు ్లగా హెచ్‌ఎస్బీసీ, జేపీ మోర్గాన్, స్టేట్ స్ట్రీట్, మాస్ మ్యూచువల్, లండన్ స్టాక్ ఎక్ఛేంజీ వంటి బీఎఫ్‌ఎస్‌ఐ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు దేశంలో దాదాపు 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాయి. బీఎస్‌ఎఫ్‌ఐ రంగంలో పేరొందిన కంపెనీలన్నీ ఇప్పటికే హైదరాబాద్ ను కీలకమైన వ్యాపార కేంద్రంగా గుర్తించాయి. కొత్తగా ఏర్పడే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని ప్రభుత్వం అంచనా వేసింది. అందుకే ఇప్పటికే తెలంగాణ లోని యువత కోసం నైపుణ్య శిక్షణను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పింది కాంగ్రెస్ ప్రభుత్వం.బీఎస్‌ఎఫ్‌ఐ రంగంలో ఉన్న డిమాండ్ కు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం భారీ ఖర్చుతో కూడుకున్న పని. ఇప్పుడు ప్రపంచంలో పేరొందిన కంపెనీలు ఒక్కో విద్యార్థిపై 5 లక్షల నుంచి 6 లక్షలు శిక్షణకు ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు శిక్షణ పూర్తయిన తర్వాత విద్యార్థులు తమ సంస్థలో పని చేస్తారా.. లేదా ఎక్కువ ప్యాకేజీలకు మరో సంస్థకు వెళతారా.. అనే సవాళ్లు కూడా గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు ఎదురవుతున్నాయి. అందుకే పరిశ్రమల అవసరాలను, ఇప్పుడున్న సవాళ్లను అధిగమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ప్రదర్శించారు. జనవరిలోనే బీఎఫ్‌ఎస్‌ఐ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ డిమాండ్ కు అవసరమైన ఉద్యోగాల కల్పించే దిశగా యువతకు రెగ్యులర్ డిగ్రీతో పాటుగానే నైపుణ్య డిగ్రీ కోర్సును అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి యువత బంగారు భవిష్యత్తుకు తోడ్పడేలా.. మరింత సాకారం అందించేందుకు సిద్దం అవుతోంది. అందులో భాగంగానే తెలంగాణ ఉన్నత విద్యామండలి.. బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ కన్సార్టియంతో ఒప్పందం కుదుర్చుకుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు అత్యంత ఖరీదైన మినీ డిగ్రీ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసింది. రెగ్యులర్ డిగ్రీ కోర్సుతో పాటుగానే ఈ కోర్సును విద్యార్థులకు నేర్పించనున్నారు.

ఇవాళ ఏఈఈలకు నియామకాలు

తెలంగాణ నీటిపారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి చేతుల మీదగా సెప్టెంబరు 26 సాయంత్రం నియామకపత్రాలు అందజేయనున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఏఈఈలతోపాటు మరో 1800 మంది లస్కర్లకు కూడా నియామకపత్రాలు అందజేయనున్నారు. దీంతోపాటు ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులపై ఏర్పాటు చేయనున్న ప్రజంటేషన్ కార్యక్రమానికి సీఎం హాజరు అవుతారు. అనంతరం ఈఎన్సీలు, సీఈ, ఎస్ఈ, ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏఈలతో నీటిపారుదల శాఖ ఏర్పాటు చేయనున్న

**తెలంగాణ ఐసెట్ 2024 కౌన్సెలింగ్‌లో 90 శాతం సీట్ల భర్తీ.. సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు ఇదే**

తెలంగాణ ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్ పూర్తైంది. కన్వీనర్ కోటాలో మొత్తం ఎంబీఏ, ఎంసీఏ సీట్లలో 90.20 శాతం మేరక సీట్లు భర్తీ అయ్యాయి. ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్‌లో సీట్లను మంగళవారం కేటాయించారు. ఎంబీఏలో 28,345 సీట్లలో 25,747 మంది, ఎంసీఏలో 6,966 సీట్లలో 6,095 మందికి సీట్లు కేటాయించినట్లు ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. సీట్లు పొందినవారు సెప్టెంబర్ 27వ తేదీలోపు ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. సెప్టెంబర్ 28వ తేదీలోగా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతోపాటు ఆయా కాలేజీలకు హాజరవ్వాలని సూచించారు. కాలేజీల్లో సీట్లు వద్దనుకునే వారు సెప్టెంబర్ 27లోపు ఆన్‌లైన్ ద్వారా సీట్లు రద్దు చేసుకోవచ్చని తెలిపారు.

# ప్రభుత్వానికి కనీసం మానవత్వం ఉందా?

-మొదటిపేజీ తరువాయి

మనసున్న ప్రతి ఒక్కరిని ఆ సంఘటన కలిచివేసిందన్నారు.

కస్తూరిబాయి అనే మహిళ చెప్పుల దుకాణాన్ని బుల్డోజర్‌తో తీసి పారవేయటం అనేది మానవత్వం ఉన్న సర్కారు చేయాల్సిన పనేనా? అని ప్రశ్నించారు. సామాన్లు తీసుకుంటా అంటే కనీసం గర్భిణిలకు కూడా సమయం ఇవ్వారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒక్కటే అడుగుతున్న. ఈ ప్రభుత్వా నికి కనీసం మానవత్వం లేదా? అని సూటిగా నిలదీశారు. హైడ్రా బాధితులకు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా తెలంగాణ భవన్‌కు రండి. న్యాయపరంగా, మీకు మేము అండగా నిలుస్తం. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, లీగల్ సెల్ మీకు పూర్తి అండగా నిలుస్తుందని హైడ్రా బాధితులకు భరోసా నిచ్చారు.

దేశ రాజకీయాల్లోనే సంచలనం కలిగించే వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ చేశారు. హైదరాబాద్‌లో జరగబోయే మూసీ నది సుందరీకరణ పనుల విషయంలో చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ అవుతున్నాయి. ఫతేనగర్‌లోని సీవేజ్ ప్లాంట్ పని తీరు పరిశీలించేందుకు వెళ్లిన కేటీఆర్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి, మూసీ సుందరీకరణ పనులపై హాట్ కామెంట్స్ చేశారు. మూసీ సుందరీకరణ పనులు పాకిస్థాన్ కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు కేటీఆర్. మూసీ సుందరీకరణ ప్రక్రియను తాము ప్రారంభించామని గుర్తు చేశారు. మూసీలో కొత్తగా చేయడానికి ఏం లేదని చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం చాలా చేసిందన్నారు. అయినా సరే మూసీ ప్రాజెక్టు కోసం లక్షా 50 వేల కోట్లు అని ఒకసారి 50 వేల కోట్లు అని ఇంకొకసారి, 70వేల కోట్ల మరోసారి రేవంత్ చెబుతున్నారని విమర్శించారు. మీరు చేయాల్సిన పనులను గతంలోనే చేశామన్నారు. ఇప్పుడు అంత ఖర్చు పెట్టి ఏం చేస్తారో ప్రజలకు చెప్పాలని అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడో చేపట్టిందన్నారు కేటీఆర్. అందులో భాగంగానే ప్రతిరోజూ 20 కోట్ల లీటర్ల మురికి నీటిని శుద్ధి చేయాలనే ఉద్దేశంతో 4 వేల కోట్ల రూపాయలతో 31 ఎస్టీపీల? ఏర్పాటు చేశామన్నారు. వంద శాతం సీవరేజ్ ట్రీట్‌మెంట్ చేసే సిటీగా హైదరాబాద్‌ను మార్చాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. కూకట్‌పల్లి ఫతేనగర్‌లోని 133 ఎంఎల్‌డీల ఎస్టీపీ ప్రారంభానికి రెడీగా ఉందని త్వరలోనే మిగతా ప్రాంతాల్లోని ఎస్టీపీలను సందర్శిస్తామన్నారు. మురికి నీరు వెళ్లడంతోనే మూసీకి ఈ దుస్థితి వచ్చిందని అన్నారు కేటీఆర్. ఈ ఎస్టీపీలన్నీ పని చేసి స్వచ్ఛమైన నీరు మూసీలోకి వెళ్తే ప్రత్యేకంగా సుద్ధి చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అలాంటి విషయంపై సీఎంతోపాటు మిగతా మంత్రులు కాంగ్రెస్ నేతలు నోటికొచ్చిన ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా రోజుకో రకమైన మాటలు వింటుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయని విమర్శించారు. ఈ సుందరీకరణ పేరుతో భారీ కుంభకోణం జరుగుతోందని దాన్ని బయటకు తీస్తామని హెచ్చరించారు.



పాకిస్తాన్‌కు చెందిన కంపెనీలకు ఈ పనులు కట్టబెట్టే ప్రయత్నాల్లో రేవంత్ ప్రభుత్వం బిజీగా ఉందన్నారు. అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని కచ్చితంగా బుద్ధి చెప్పే టైం వస్తుందని జోస్యం చెప్పారు. సుందరీకరణ పేరితో నాటకాలు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. అక్కడ కొత్తగా చేయాల్సిందేమీ లేదన్న కేటీఆర్... రైతుభరోసా లాంటివి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పబ్లిసిటీ స్టంట్లతో ఎక్కువ కాలం ప్రజలను మభ్యపెట్టలేరని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌కు చేసిన మంచి ప్రజలకు బాగా తెలుసు అన్నారు. మూసీ చుట్టూ ఉన్న వాళ్లకు 12 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామన్న రేవంత్ ప్రకటనను కేటీఆర్ స్వాగతించారు. అయితే గతంలో చేసిన ప్రకటనలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా కట్టించలేదని ఆరోపణలకు ఇచ్చే సమాధానమేంటని నిలదీశారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్న భట్టి విక్రమార్కను నగరమంతా తిప్పి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు చూపించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. అంతే కాకుండా ఇప్పుడు అవే ఇళ్లను మూసీ బాధితులకు ఇస్తామని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వాటిని కేసీఆర్ ప్రభుత్వం కట్టకపోయి ఉంటే... ఇప్పుడు ఎలా ఇచ్చేవాళ్లని అడిగారు. ఫార్మా సిటీ భూసేకరణపై కూడా రకరకాల ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు కేటీఆర్.

**నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్స్**

: తెలంగాణలో హైడ్రా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న వేళ ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. త్వరలో మూసీ ప్రక్షాళణ కూడా మొదలు కాబోతున్న : తెలంగాణలో హైడ్రా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న వేళ ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. త్వరలో మూసీ ప్రక్షాళణ కూడా మొదలు కాబోతున్న నేపథ్యంలో నిర్వాసితుల్ని ముందుగానే గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూసీ నిర్వాసితులకు 16వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్ లో నివాసం ఉంటున్న వారిని అక్కడినుంచి తరలించి ఆర్థిక సాయం అందిస్తారు. అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కూడా ఇస్తారు. అధికారంలోకి వచ్చాక మూసీ ప్రక్షాళణ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. లండన్ పర్యటనలో థేమ్స్ నదిని ఆయన పరిశీలించి వచ్చారు. అదే తరహాలో ఇక్కడ కూడా మూసీని ప్రక్షాళణ చేస్తామని చెప్పారు. నిధుల కేటాయింపుకి కూడా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. అయితే అసలు సమస్య అంతా నిర్వాసితుల తరలింపుతోనే ముడిపడి ఉంది. మూసీనది చాలా చోట్ల ఆక్రమణలకు గురైంది. మూసీ రివర్ బెడ్ పరిధిలో, బఫర్ జోన్ పరిధిలో పేదలు నివాసం ఉంటున్నారు. వరదలు వచ్చినప్పుడు వారు తీవ్రంగా నష్టపోతారు. అయితే ప్రత్యామ్నాయం లేక తిరిగి అక్కడికే చేరుకుంటున్నారు. వారందర్నీ తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం హైడ్రా చర్యల వల్ల కూడా చాలామంది నష్టపోయారు, బాధితులతోపాటు ప్రతిపక్షం కూడా తీవ్ర విమర్శలు చేస్తోంది. మూసీ విషయంలో ఆ తప్పులు లేకుండా నిర్వాసితుల్ని ముందుగానే సంతృప్తి పరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సర్వే చేపట్టింది. ఆ సర్వేలో 10,200 మందిని నిర్వాసితులుగా గుర్తించారు. వారందరికీ ప్రత్యామ్నాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయిస్తున్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, హైదరాబాద్ మెట్రో రైలు సహా.. పలు ఇతర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం మూసీ నిర్వాసితులకోసం 16వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు ప్రాథమిక కసరత్తులు పూర్తి చేస్తాయి. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్తారు అధికారులు. వారికి ఎక్కడెక్కడ ఇళ్లను కేటాయించారో తెలియజేస్తారు. రివర్ బెడ్ లో ఉన్న ఆక్రమణలను ముందుగా తొలగించి బాధితుల్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తారు. ఇక మూసీ బఫర్ జోన్ లో ఉన్న నిర్మాణాలకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుంది. ఇక్కడ కొంతమందికి పట్టాలు కూడా ప్రభుత్వం ఇచ్చింది. ఆ పట్టాభూమికి పరిహారం కూడా ఇస్తారు. మూసీ నిర్వాసితులకు చట్ట ప్రకారం పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలను గుర్తించాలని.. వాటి ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్లను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆయా ప్రాంతాల్లో ఆక్రమణల వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికే చాలా చోట్ల ఆక్రమణల తొలగింపు జరిగిందని.. తిరిగి అక్కడ ఆక్రమణలు జరగకుంటా.. చెరువులు, నాలాలు ఆక్రమణకు గురి కాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని, ఆ ఫుటేజ్ ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సూచించారు.

## మరింత దూకుడు



**హైదరాబాద్ :** మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు. దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో నివసిస్తున్న కుటుంబాల పునరావాసానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు. రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు. బఫర్ జోన్‌కు సంబంధించి భూ సేకరణ, పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని దాన కిషోర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఆ తరువాత మాత్రమే భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని దాన కిషోర్ తెలిపారు. మూసీ పరిధిలోని నిర్వాసితులు అనవసరమైన అపోహలకు లోను కావొద్దని, అర్హులందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు

## ఏడాదిలోగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తాం



-మొదటిపేజీ తరువాయి

నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్డర్ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

**ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యమైందని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం.

ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. మిగతా నిధులు కూడా త్వరలో విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వారి వెంట నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, ఈర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గోడ దూకిన ఎమ్మెల్యేలు అటో.. ఇటో పరిస్థితి

-మొదటిపేజీ తరువాయి


టాప్‌న్యూస్‌లో నిలిచింది. కొద్ది రోజుల క్రితం ఫిరాయింపుల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ల మధ్య రచ్చ రాజకీయ వర్గాలలో తీవ్ర దుమారం లేపింది. బీఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, ఆరికెపుడు గాంధీ, ప్రకాష్ గౌడ్ లతోపాటు మొత్తం పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద లు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను కలసి వినతి పత్రం ఇచ్చినా ఆయన పట్టించుకోట్లేదని హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదును విచారించిన కోర్టు నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ కార్యాలయానికి సూచించింది. ఈ వ్యవహారంలో ఆరికెపుడు గాంధీ స్పందిస్తూ నేను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదు, బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే పాడి కౌశిక్ రెడ్డి అరికెపుడి గాంధీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ కండువా కప్పుతానని చెప్పడంతో, దమ్ముంటే మా ఇంటికి రావాలి.. లేదంటే నేను కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్తానని సవాల్ విసిరారు. అంతేకా? ఏకంగా కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి మరీ అనుచరులతో ఇంటి మీద హంగామా చేశాడు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలపై ఆరికెపుడిగాంధీ స్పందించనప్పటికి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సీఎల్పీ సమావేశం జరిగిన మాదాపూర్ ప్రాంతం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉంది. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డిని మార్యద పూర్వకంగా కలిశాడు. దానికి ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు. ఇదంతా ఒకెత్తైతే మాదాపూర్ లో జరిగిన సీఎల్పీ మీటింగ్ కి ఆరికెపుడు గాంధీ హాజరయ్యారు. ఇక్కడే అసలు ట్విస్ట్ నెలకొంది. గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరనప్పుడు సీఎల్పీ సమావేశానికి ఎలా వెళతారనేది ప్రతిపక్షాల ఆరోపణ. హరీష్ రావు కూడా ఇప్పటికే కౌంటర్ స్టార్ట్ చేశారు. వివాదం నుంచి బయటపడేందుకు, తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని చెప్పుకొన్న అరెకపూడి గాంధీ.. ఇప్పుడు సీఎల్పీ భేటీలో పాల్గొనడం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్‌లో చేరినట్టు గతంలో ఎక్స్‌లో పోస్టు చేసిందీ ఆయనే.. పబ్లిగ్గా ప్రకటించిందీ ఆయనే? ఆ తర్వాత పీఏసీ చైర్మన్ పదవి విషయంలో వివాదం చెలరేగడంతో తాను కాంగ్రెస్‌లో చేరలేదన్నదీ ఆయనే? ఇప్పుడు కాంగ్రెస్ శాసనసభాపక్ష భేటీకి హాజరైందీ ఆయనే.. కానీ, ఇప్పటికీ ఆయన అటో, ఇటో అన్నది మాత్రం ఎవ్వరికీ అర్థం కావడం లేదు. తానెటువైపనే విషయాన్ని గాంధీ కూడా గట్టిగా చెప్పలేని పరిస్థితి.

## సంపాదకీయం

# ఏకస్వామ్యం వైపుగా జమిలి ఎన్నికలు

'ఒకే దేశం ఒకే పన్ను' నినాదం తర్వాత, నేడు 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' అనే యజ్ఞం కోసం కేంద్రం సిద్ధమైపోయినట్టుంది. గత సంవత్సరమే మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయడం, అది సిఫారసులు ఇవ్వడం, కేంద్ర మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపడం, ప్రభుత్వం అందుకు అనుగుణంగా సన్నద్ధం కావడం జరిగిపోతోంది. ఈ సిఫారసుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం జరుగుతుంది. ఒకవేళ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఏదైనా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం జరిగితే, వాటి కాలపరిమితి కూడా లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత, ఆ రాష్ట్రాలు మరలా లోక్‌సభతో కలిపి ఎన్నికల కోసం సిద్ధం కావాల్సి ఉంటుంది. ప్రభుత్వం వాదన ప్రకారం, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుంది. ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. ఎన్నికల నిర్వహణలో మరింత సౌలభ్యం ఏర్పడుతుంది. ఎన్నికల కోడ్ మాటిమాటికి లేకపోవడం కారణంగా వివిధ సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు తొలగుతాయి. కాబట్టి పరిపాలనలో అడ్డంకులు లేకుండా సున్నితంగా ముందుకు నడుస్తుంది. ప్రతిపక్షం ప్రకారం, భారతదేశం ఫెడరల్ రాజ్యాంగం స్వభావంతో ఉంది. కేంద్రం హక్కులు కేంద్రానికి ఉన్నాయి. రాష్ట్రాల హక్కులు రాష్ట్రాలకు ఉన్నాయి. ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే నినాదం కింద రాష్ట్రాలు తమకంటూ ఒక ఉనికిని కోల్పోతాయి. ఈ కొత్త విధానం ఎన్నో కొత్త సమస్యలను సృష్టి స్తుంది. లోక్‌సభలో ఏదైనా ఒక ప్రభుత్వం ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వం సక్రమంగా పనిచేయకపోతే, ఆ ప్రభుత్వం మీద అవిశ్వాసం ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వం పడిపోయి మరలా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉంటుంది. కానీ, జమిలి ఎన్నికల ప్రకారం, ఈ అవకాశం ప్రజలకూ, ప్రజాప్రతినిధులకూ దొరక్కుండా పోతుంది. అంటే, ఒకసారి మనం ఎన్నుకుంటే, ఆయా ప్రభుత్వాలు ఎలా పరిపాలన చేసినా సరే, అవిశ్వాస తీర్మానం అనేది అసాధ్యం అయ్యేలా వాస్తవ పరిస్థితి ఉంటుంది. ఒకవేళ, కేంద్ర ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వచ్చేటప్పుడు, రాష్ట్రాల అసెంబ్లీల పరిస్థితి ఏమవుతుంది? ఇదే పరిస్థితి రాష్ట్రాలలో కూడా రావచ్చు. అప్పుడు లోక్‌సభ గడువు వరకు ఆ రాష్ట్రాలు వేచి ఉండాలా? అంతవరకూ ఆయా రాష్ట్రాల్లో ప్రెసిడెంట్ రూల్ విధిస్తారా? కనీస ప్రజాస్వామ్య హక్కులు ఇవ్వరా? నోట్ల రద్దు సమయంలో కూడా దేశానికి ఏదేదో మంచి జరిగిపోతుందనీ, ఇదో మహా యజ్ఞం అనీ నమ్మించారు. జీఎస్టీ సమయంలో కూడా ఇలానే నమ్మించారు. వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. ఖర్చు తగ్గుతుందనే సాకుతో దేశమంతా ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం అనేది పార్లమెంటరీ రాజ్యాంగానికి, ఫెడరల్ విధానానికి విరుద్ధం. 2014 నుండి ఎన్నికలు మరింత ఈవెంట్ మేనేజ్మెంట్‌గా మారిపోయాయి. ఎన్నికలు ఒక భారీ వ్యాపారం అయ్యాయి. ఎలక్టోరల్ బాండ్ల కుంభ కోణం మనకు తెలిసిందే. వ్యాపారాలు నిశ్చయంగా ధనిక వర్గానికి మాత్రమే ప్రయోజనం ఇస్తాయి. అలానే, వ్యాపారంగా రూపొందిన ఎన్నికలు కూడా. ప్రజలకు ప్రజాస్వామ్యం అనే మాటలు చెబుతూ, ఒకవైపు కార్పొరేట్లు, మరోవైపు విపరీతంగా డబ్బు బలం ఉన్న ధనిక పార్టీలు కుమ్మక్కై మొత్తం ఎన్నికలని హైజాక్ చేసి దేశమంతా ఒకే పార్టీ ఉండేలా శాసించే పరిస్థితి రావచ్చు. ముఖ్యంగా 1990 తర్వాత ప్రారంభమైన ప్రపంచీకరణ ప్రజా ప్రయోజనాలను పక్కకు తోసి, పాలసీల్లో కార్పొరేట్ వర్గం ప్రయోజనాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 2014 తర్వాత ఇది మరింత తీవ్రస్థాయికి చేరుకుంది. ప్రశాంత్ కిషోర్‌ల ప్రవేశంతో ఎన్నికల రూపురేఖలే మారిపోయాయి. దేశంలోకి విపరీతంగా వచ్చి పడుతున్న పెట్టుబడులకు ఒక సానుకూలమైన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు కావాలి. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారీ వర్గానికి తమకు ఇబ్బంది కలగని, తమ పాలనా విధానాలకూ, తమ వ్యాపార ప్రయోజనాలకూ అడ్డంకులు లేని ఒక సున్నితమైన ఆర్థిక విధానం కావాలి. ఎన్నికలు దేశమంతా ఒకేసారి నిర్వహిస్తే ప్రయోజనం పొందేది. ఎన్నికల ఈవెంట్ మేనేజ్మెంట్ నిర్వహించగలిగే బీజేపీ లాంటి బలమైన పార్టీలే. చిరునామా కోల్పోయేది రాష్ట్రాలకు సంబంధించిన చిన్న పార్టీలే. ఎన్నికల మీద మరింత భారీగా పెట్టుబడులు చేరతాయి. కాబట్టి ఖర్చు తగ్గడం అనేది జరగదు. ఎన్నికల నిర్వహణ మరింత సులభం అవుతుందనే వాదన అర్థం లేని మాట. ఎన్నికలను నిర్వహించే ఎన్నికల కమిషన్ ఇలా ఎన్నికల నిర్వహణ కష్టం అవుతుందని ఏనాడైనా చెప్పినట్టు భారత పౌరులు విన్నట్టు లేదు. ఇంతవరకు ఎన్నికల నిర్వహణలో వైఫల్యాలను మనం చూడ లేదు. అలానే, సంక్షేమ పథకాలకు ఎన్నికల కార ణంగా ఆయా రాష్ట్రాల్లో ఇబ్బంది వచ్చినట్టు ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవు. ఒకవేళ అలాంటి సమస్యలు ఉంటే అవి ప్రభుత్వం వైఫల్యం అవు తుంది. కానీ, ఎన్నికలు అందుకు కారణం కావు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలకు సమయం ఆదా అవుతుందనేది మరో వాదన. రెండు సార్లు ఓటు వేసే ప్రజలు ఒకసారే ఓటు వేస్తారు అని. కానీ ప్రజలకు ఈ ఒక్క రోజూ ఆదా చేసేసినంత మాత్రాన వారికి ఒనగూడే ప్రయోజనం ఏమీ ఉండదు. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు దేశమంతా జరిగి, ఆ తర్వాత ఎలాంటి సమస్య వచ్చినా సరే మరలా ఐదు సంవత్సరాల వరకు ఎన్నికలు నిర్వహించని పరిస్థితి ఉన్నప్పుడు వినడానికి బాగానే ఉంటుంది. కానీ ప్రజాస్వామ్యం మెల్లమెల్లగా ఏకస్వామ్యంలోకి పయనిస్తుంది. లోక్‌సభకు అనుగుణంగా రాష్ట్రాలలోని శాసన సభలు తమకు తాము సర్దుకోవడం అలవాటు చేసుకుంటాయి. ఇలా సర్దుకోవడం పరోక్షంగా ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేసి కేంద్రాన్ని బలోపేతంగా మార్చుతుంది. అప్పుడు వీరు కలలుగనే హిందూ రాష్ట్రం ఇంకా ఎంతో దూరంలో ఉండదు. ఎన్నికలు మాటిమాటికీ నిర్వహించేటప్పుడు ఏదైనా పాలనాపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు వాటిని సులభతరం చేయడానికి మారుతున్న కాలంతో పాటు ఎన్నికల పద్ధతులు మరింత ఆధునీకీకరణం చేయడానికి ప్రయ త్నాలు జరగాలి. అంతేగాని మొత్తం ఎన్నికలన్నిటినీ ఒక దగ్గరే ప్యాకింగ్ చేసే పద్ధతులు ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం అందించవు. ఏవైనా ప్రయోజనాలు అంది స్తే బలమైన పార్టీలకూ, స్వేచ్ఛా వాణిజ్యం చేస్తున్న కార్పొరేట్ వర్గానికి మాత్రమే. ప్రజలు కనీస హక్కులు కూడా కోల్పోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదు.

# మానవతావాది చిలకమర్తి



సాధారణంగా పుస్తకాలలో చదవడం కన్నా, దృశ్య శ్రవణ రూపంలో చూపిస్తే, వినిపిస్తే, అవలీలగా అందరికీ చేరి, ఎప్పటికీ గుర్తుండి పోతుంది. ఈ విషయాన్ని ఎప్పుడో గ్రహించిన పూర్వీకులు ప్రయోగాత్మకంగా చేసి సఫలీ కృతులైనారు. నాటి నాటకాలు, వీధి భాగోతాలు, హరికథలు, బుర్రకథలు, ముఖ్యంగా మన పౌరాణికాలు, ప్రబంధాలు సామాన్య ప్రజలకు అతి సులువుగా అర్థమయ్యేటట్లు చేశారు. అలాంటి ప్రజానాడి తెలిసి తదనుగుణంగా సామెతలు, నుడికారాలు, లోకోక్తులను, జాతీ యాలను తన నాటక రచనలలో చొప్పించి, ఆయా పాత్రల ద్వారా సగటు ప్రేక్షకునికి ఎంతో అనుభూతిని అందచేసిన మహా రచయిత, మానవతా వాది, దాదాపు పాతిక వరకు నాటకాలను సృష్టించిన సంఘ సంస్కర్త, జాతీయ, అంతర్జాతీయ సాహితీ పండితుల మన్ననలను పొందిన మహనీయుడు చిలకమర్తి. చిలకమర్తి లక్ష్మీనరసింహం ( సెప్టెంబరు 26, 1867 – జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణ వాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకరు. మహాకవి, కళాప్రపూర్ణ ఆయన బిరుదులు. ఇరవై రెండేళ్ళ వయస్సప్పుడు ఆయన రచించిన "గయోపాఖ్యానం" అనే నాటకం "ప్రతులు లక్ష"కి పైబడి అమ్ముడు పోవట మనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం. లక్ష్మీ నరసింహం 1867 సెప్టెంబర్ 26 న పశ్చిమ గోదావరి జిల్లా, పెరవలి మండలము లోని ఖండవల్లి గ్రామములో ఒక బ్రాహ్మణ కుటుంబములో వెంకయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య వీరవాసరం, నరసాపురం పట్టణాలలో సాగింది. 1889లో రాజమండ్రి హైస్కూలులో పట్టం చేత పట్టుకొన్నారు. 1889 లో రాజమండ్రి ఆర్య పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా చేరారు. తరువాత ఇన్నీసు పేట స్కూలు లోనూ, మునిసిపల్ హైస్కూలు లోనూ విద్యాబోధన సాగించారు. తరువాత ఒక సంవత్సరం "సరస్వతి పత్రిక" సంపాదకునిగా పని చేశారు. ఆపై ఉద్యోగం విరమించి 1899లో హిందూ లోయర్ సెకండరీ స్కూల్ స్థాపించి 9 సంవత్సరాలు నడిపారు. తరువాత ఆ పాఠశాల వీరేశలింగం ఉన్నత పాఠశాలగా మార్చ బడింది. పాఠశాలలో ఉన్నపుడే పద్యాలు వ్రాయడం ప్రారంభించిన లక్ష్మీ నరసింహం ఎన్నో రచనలు చేశారు. "కీచక వధ" ఆయన మొదటి నాటకం. తరువాత ద్రౌపదీ పరిణయం, గయోపాఖ్యానం, శ్రీరామ జననం, సీతా కళ్యాణం, పారిజాతాపహరణం వంటి నాటికలు రచించారు. గయోపాఖ్యానం నాటకంలో "టంగుటూరి ప్రకాశం పంతులు అర్జునుడి వేషం" వేసేవారు. ఆయన వ్రాసిన నవలలలో రామచంద్ర విజయం, హేమలత, అహల్యాబాయి, సుధా శరచ్చంద్రము ముఖ్యమైనవి. సరస్వతి పత్రిక సంపాదకునిగా ఉన్నపుడు సౌందర్య తిలక, పార్వతీ పరిణయం వ్రాశారు. ఇంకా అనేక రచనలు చేశాడు. అటు తెనుగు సాహిత్య, నాటక రంగాలకు, ఇటు సంఘ సంస్కరణోద్యమానికి మహోన్నత సేవలను అందించిన అపూర్వ వ్యక్తి కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీ నరసింహం. వీరు రచించిన "గయోపాఖ్యానం" నాటక పద్యాలు, "వందేళ్ళ" నుండి తెలుగు వారి నోట వినిపిస్తూ ఉన్నాయి. నాటక సమాజం ఉన్న ప్రతీ ఊరులోనూ ఈ నాటకాన్ని ప్రదర్శించారు. 1943 నాటికి లక్ష ప్రతులు (కాపీలు) అమ్ముడు పోయినాయి అంటే అది ఎంత గొప్ప రచనో చెప్పకనే తెలుస్తోంది. 1908లో ఒక ప్రెస్ స్థాపించారు. 1916 లో మనోరమ, పత్రిక అనే పత్రిక స్థాపించారు. దీని ద్వారా గణపతి, రాజరత్నము, రఘుకుల చరిత్ర (కాళిదాసు రచన రఘు వంశానికి అనువాదం), సిద్ధార్థ చరిత్ర వంటివి ప్రచురించారు. 21 అధ్యాయాల్లో రాసిన స్వీయ చరిత్రములో, ఆయన జీవిత కృషి మొత్తం వివరించ బడింది. బాల్యం, నర్సాపురంలో చదువు, రాజమండ్రిలో విద్యాభ్యాసం, ఉద్యోగం. గ్రంథరచన, నాటక సమాజం, వివాహం, మండల సభల్లో పాల్గొనడం, రామమోహన పాఠశాల ఏర్పాటు, నిర్వహణ, ఉన్నత పాఠశాల ప్రారంభం, కుటుంబ సమస్యలు, కష్టాలు, టంగుటూరి ప్రకాశం ఇంగ్లండ్ యాత్ర, హితకారిణి సమాజ స్థాపన, అచ్చు యంత్రాన్ని నెలకొల్పడం, భారత జాతీయ కాంగ్రెస్ సభకు హాజరవడం, పత్రికా సంపాదకత్వం, నిర్వహణ %-% యివన్నీ సవివరంగా రాశారు. చిలకమర్తి ఏకసంధాగ్రాహి మాత్రమే కాదు, అద్భుతమైన జ్ఞాపక శక్తి కలిగి, స్వీయ చరిత్రలో, తన జీవిత కాలంలో జరిగిన ఘటనలను, సూక్ష్మాంశాలతో సహా చిత్రించారు. చారిత్రక ఘటనలను సమతూకం తోనూ, వ్యక్తుల గూర్చి రాస్తున్నప్పుడు రాగద్వేషాల కతీతంగా, స్పష్టంగా, క్లుప్తంగా రాశాడు. నిత్యనైమిత్తకాల గూర్చి రాస్తున్నా, వాటినొక అంతర్ దృష్టితో పరికించారు. లక్ష్మీ నరసింహం మొదటి తరం సంఘ సంస్కర్త. 1909 లో సామాజికంగా వెనుక బడిన వర్గాలకోసం ఒక పాఠశాల (రామమోహన పాఠశాల) స్థాపించారు. నిమ్న జాతుల వారి గురించి ప్రత్యేకంగా ఒక పాఠశాలను స్థాపించిన ఘనత ఆంధ్ర దేశంలో చిలకమర్తి వారికి దక్కుతుంది. ఎందుకంటే అంతకు మునుపు ప్రభుత్వంచే నడుప బడుతున్న ఒకటి రెండు పాఠశాలలు తప్ప దళితుల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఎవరూ స్థాపించ లేదు. కేవలం తన పుస్తకాల నుండి వచ్చిన రాబడితోనే, తన స్వంత ధనంతో ఆ రామమోహన పాఠశాలను 13 సంవత్సరాలు నడిపి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ గా చేసారు. బ్రహ్మసమాజం, హితకారిణీ సమాజం వంటి సంస్కరణ దృక్పథం గల సంఘాల కార్య కలాపాలలో పాలు పంచుకొన్నారు. దేశమాత అనే వారపత్రిక ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వ్యాసాలు వ్రాశారు. గాంధీజీ భారత రాజకీయ పటంలోకి రాక మునుపే హరిజన బాలులకు చదువు చెప్పేందుకు " రాజారామోహన రాయి పాఠశాలను " నడిపించి తనలో నిక్షిప్తమై ఉన్న సంస్కరణాభిమానాన్ని చాటి చెప్పారు. ఇన్ని సుగుణాల సమాహారం మన చిలకమర్తి లక్ష్మీనరసింహం. తనకు మార్గదర్శకుడైన వీరేశలింగం పంతులు గారితో కలసి, రాజమహేంద్ర వరంలో హితకారిణీ సంస్థ నడిపించారు. కనుచూపు కోల్పోయినా, పరిస్థితులకు ఎదురొడ్డి నిలచి, పోరాడి, జీవితాంతం తెలుగు సాహిత్య నాటక రంగాలకు, సాంఘిక సంస్కరణలకు తన జీవిత కాలం ధారపోశారు. ఓ సుప్రసిద్ధ నాటక కర్తగా, హాస్య రచయితగా, పద్య, గద్య రత్నాకరుడిగా, నవలా రచయితగా తన రచనలతో సామాజిక ప్రయోజనాన్ని ఆశించి సాధించారు. "గురజాడ వారి కన్యాశుల్కం, వేదం వారి ప్రతాప రుద్రీయం, శ్రీపాద గారి బొబ్బిలి యుద్ధం, చిలకమర్తి వారి గయోపాఖ్యానం" తెలుగు నాటక మణి రత్నాలు. అనేక తెలుగు పద్య, గద్య రచనలు కావించారు చిలకమర్తి. వీటిలో అత్యధికాదరణలు పొందినవి 'గయోపాఖ్యానం', 'గణపతి'. 1943లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను కళాప్రపూర్ణ పురస్కారంతో సత్కరించింది. 1946, జూన్ 17న లక్ష్మీనరసింహం మరణించారు.

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి



బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పిం చాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయి నప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృశ్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు. ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు. మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు. మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణ శాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌదూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు. మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు. 1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

## పర్యావరణమే మానవాళికి మనుగడ

ప్రపంచ మానవాళితో పాటు ప్రాణికోటి ఆరోగ్యవంతమైన జీవనానికి పర్యావరణ ఆరోగ్య పరిరక్షణ అత్యవసరమని గుర్తించిన 'అంతర్జాతీయ పర్యావరణ ఆరోగ్య సమాఖ్య' తీర్మానం మేరకు 2011 నుంచి ప్రతి ఏట 26 సెప్టెంబర్‌న విశ్వ దేశాలు 'ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ మానవాళి ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి అవసరమైన వైజ్ఞానిక శాస్త్ర అంశాలను పర్యావరణ ఆరోగ్యంగా భావిస్తారు. కరోనా మహమ్మారి విషవలయంలో ప్రపంచ ప్రజానీకం శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక ఒత్తిడికి గురి కావడాన్ని నిస్సహాయంగా చూస్తూనే ఉండి పోవలసి వచ్చింది. పర్యావరణ విచ్ఛిన్నతే కరోనా వ్యాప్తికి కారణమనే పెద్ద గుణపాఠాన్ని నేర్పి, మన కర్తవ్యాలను జాగృత పరిచింది గరళ కరోనా వైరస్. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినం–2024 థీమ్‌గా 'పర్యావరణ ఆరోగ్యం : విపత్తుల్లో నష్టాల అదుపు నిర్వహణ, పౌర సమాజ సురక్షకు వాతావరణ మార్పులను అదుపు చేయడం' అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. కరోనా విపత్తుతో ఐరాస ప్రతిపాదించిన 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలన్నీ దుష్ప్రభావితం కావడం జరిగింది. అందరికీ ఆరోగ్య కల్పించాలనే మహా యజ్ఞానికి, ప్రధాన అంశంగా పర్యావరణ పరిరక్షణ అత్యవసర చర్యలు నిరంతరం, అణుక్షణం అందరం ఐక్యతతో తీసుకోవాలసిన అగత్యం దాపురించింది. కోవిడ్–19 వైరస్ వ్యాప్తికి పర్యావరణ ఆరోగ్య వినాశనమే ప్రధాన కారణమని తెలుసుకోవాలి. పర్యావరణ ఆరోగ్య విచ్ఛిన్నానికి కారణాలుగా హరిత గృహ వాయువులతో భూతాపం, వాతావరణ ప్రతికూల మార్పులు, నేల నీరు గాలి కాలుష్యాలను ప్రస్తావిస్తున్నారు. పర్యావరణం, ఆరోగ్యం, ఆర్థిక ప్రగతిల మధ్య విడదీయరాని సంబంధం ఉంటుందని మన చేదు అనుభవం చెబుతున్నది. పర్యావరణ ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన అన్ని చర్యలను సత్వరమే తీసుకోవాలని, వ్యాధులకు దూరంగా ఆరోగ్య కవచంతో జీవనం సాగించాలనే ప్రచారం చేయాలి. పర్యావరణ విచ్ఛిన్నతతో ఎబోలా, కలరా, హెచ్1యన్1 ఫ్లూ, మార్స్, సార్స్, మెనింజైటిస్ లాంటి ప్రమాదకర అనారోగ్యాలు కనిపిస్తాయి. భూగ్రహం ప్రాణి మనుగడకు అనుకూల వాతావరణాన్ని కలిగి ఉంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణ మార్పులు, హరిత వనాల/అడవుల రక్షణ, శిలాజ ఇంధన వినియోగం తగ్గించడం, తరగని సాంప్రదాయేతర ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఆహార భద్రత, మానవ భద్రత, నీరు–గాలి–నేల నాణ్యతల సంరక్షణ, అంటువ్యాధులకు అడ్డుకట్ట వేయడం, పర్యావరణ విద్య ప్రచారం, పోషకాహారం,

# కే.టీ.ఆర్ ని విమర్శించే నైతిక హక్కు మాక్కాన్ సింగ్ లేదు.

= పదేళ్ల కేసీఆర్ పాలన సింగరేణి లో సర్గయుగం

= సింగరేణి కార్మికులకు నికర లాభంలో 33 శాతం చెల్లించాలి

= రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణి కార్మికులకు సంస్థ నికర లాభంలో 33 శాతం చెల్లిస్తామని డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క ప్రకటించించిన విధంగా కార్మికులకు చెల్లించాలని కేటీఆర్ మాట్లాడితే వారిపై మాక్కాన్ సింగ్ చేసిన విమర్శలను ఖండిస్తున్నమని కేటీఆర్ ని విమర్శించే స్థాయి గాని నైతిల హక్కు మాక్కాన్ సింగ్ కు లేదని అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరు సమావేశం ఆయన మాట్లాడారు. నందమూరి బాలకృష్ణ ను మరిపించే విధంగా తట్ట చెమ్మస్ తోని కార్మికుల డ్రెస్ తో అసెంబ్లీ లోకి వెళ్లిన మాక్కాన్ సింగ్ సింగరేణి కార్మికుల పట్ల గాని వారి సంక్షేమం కోసం పట్టింపులేదన్నారు. చంద్రబాబు నాయుడు హాయంలో సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను తీసేస్తే వాటి కొనసాగింపు కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ చేశారన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన సింగరేణి కి సర్ణయుగమని సంక్షేమంతో పాటు సింగరేణి లో విప్లవాత్మకమైనమార్పులు తీసుకు రావడం ద్వారా సింగరేణి అద్బుతమైన ప్రగతి సాధించిందన్నారు. సింగరేణి లాభాలు గణనీయంగా పెరగడంతో వాటికి అనుగుణంగా కార్మికులు లాభాల వాట పెంచుతూ కార్మిక పక్షపాతిగా కేసీఆర్ నిలిచారన్నారు. కేసీఆర్ వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించారని 19 వేల మంది సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత వారకే దక్కుతుందన్నారు. సింగరేణి కార్మికుల తల్లిదండ్రులు వైద్యసదుపాయంతో పాటు ఇళ్ల నిర్మాణానికి కార్మికులకు 10 లక్షల రుణాలు అందిచారన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేకు కార్మిక ఉద్యమాలు అంటే తెలియదని ఏ కార్మిక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర లేదన్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో సింగరేణి నికర లాభాన్ని ప్రకటించారని వారు ప్రకటించిన విధంగా సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో వచ్చిన లాభాలను కార్మికులకు చెల్లించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటాపై కార్మికులు చీదరించుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లాభాల వాట 33 శాతం చేల్లించాలని ధర్నాలు చేస్తున్న టిబిజికఏస్ నాయకులపై కేసులు పేడుతున్నరన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బెదిరేది లేదని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వందలాది కేసులను ఎద్కోకోని జైలు కు వేల్లిన చరిత్ర తమదన్నారు. సింగరేణి కార్మికులకు 33 శాతం లాభాల వాట ప్రభుత్వం చేల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్ కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి దేవి గాధం విజయ నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి చల్లగురుల మెగిళి బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆడప శ్రీనివాస్ జహిద్ పాషా పీచర శ్రీనివాస్ ఇంజపురి నవీన్ కోల సంతోష్ గౌడ్ రాజేషం యసర్ల తిమ్మెతి కౌటం బాబు జడ్సన్ జిట్టవేని ప్రశాంత్ కుమార్ సందెల మల్లయ్య ధర్మాజీ కృష్ణ ముద్దాసాని సంధ్యా రెడ్డి సట్టు శ్రీనివాస్ ఇరుగురాల్ల శ్రావన్ చింటూ వడ్లూరి రాములుస్నప్ప ఆవునూరి వెంకటేష్ కర్రి ఓదేలు లక్ష్మి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# కేటిఆర్ అసంబద్ధ వ్యాఖ్యలకు కూనంనేని ఖండన

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** ఇటీవల సింగరేణి కార్మికుల లాభాలకు వాటా సంబంధించి ప్రభుత్వంపై విమర్శ చేసే క్రమంలో సిపిఐ, ఎఐటియుసి బాధ్యత వహించాలని కేటిఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందో, ఈ ప్రభుత్వం కూడా అదే చేసిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం పాక్షికంగా కార్మికులకు వాటాలను పంచారని అన్నారు. హైదరాబాద్ మగ్ధూంభవన్ మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్, సింగరేణిలో గు ర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యతో కలిసి కూనంనేని సాంబశివరావు మీడియా సమావేశంలో మాట్లాడారు. 2023–24 సంవత్సరం పూర్తి లాభం 4701 కోట్లు కాగా 2412 కోట్ల నికర లాభాల నుండి 33 శాతం ఇచ్చారని అన్నారు. అయితే కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుండి కూడా ఇదే తంతు జరుగుతున్నదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్నపడు 2018–19 మొత్తం లాభాలు 2822.48 కోట్లు కాగా నికర లాభం 1822.91 కోట్ల నుండి కార్మికులకు వాటా ఇచ్చారని. 2019–20లో మొత్తం లాభాలు 2857.47 కోట్లు కాగా నికర లాభం 1003.52 కోట్ల నికర లాభాల నుండి మాత్రమే వాటా ఇచ్చారని, 2020–21 మొత్తం లాభాలు 777.26 కోట్లు ఉంటే నికర లాభం 441.59 కోట్లు నికర లాభాల నుండి కార్మికులకు వాటా ఇచ్చారని, 2021–22లో మొత్తం లాభాలు 1684.72 కోట్లు ఉంటే నికర లాభాలు 1193.21 కోట్ల నికర లాభాల నుండి కార్మికులకు వాటా ఇచ్చారని, 2022–23లో మొత్తం లాభాలు 3074.36 కోట్లు ఉంటే నికర లాభాలు 2222.46 కోట్ల నికర లాభాల నుండి మాత్రమే కార్మికులకు వాటా ఇచ్చారని అన్నారు. అంటే ఆనాడు కేసిఆర్ కూడా మొత్తం లాభాలలో కాకుండా నికర లాభాల నుండి మాత్రమే సింగరేణి కార్మికులకు వాటా ఇచ్చారని తెలిపారు. ఏనాడు కూడా పూర్తి లాభాలలో కేసిఆర్ ఇవ్వలేదని, పాక్షికంగానే ఇచ్చారని దుయ్యబట్టారు. సింగరేణిలో ఎనిమిదన్నర సంవత్సరాల పాటు ఒకరినే ఎందుకు సి అండ్ ఎండి నియమించారని, సింగరేణికి వచ్చిన ఆదాయాన్ని ఎక్కడికి మళ్ళించారని విమర్శించారు. కనీసం ఇల్లు లేని కార్మికులకు సొంత ఇల్లు కట్టించారా అని ప్రశ్నించారు.





తెలంగాణ ఉద్యమం ఉవ్వెతున్న వున్న రోజుల్లో లక్ష మంది కార్మికులు సింగరేణిలో ఉండేవిధంగా చేస్తానని ప్రకటించిన కేసిఆర్, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 60 వేల మంది కార్మికులకు 40 వేల మంది కార్మికులు మాత్రమే మిగిలారని అన్నారు. కొత్తగా బొగ్గుబావులు తేకపోగా కోయగూడెం, సత్తుపల్లి, శ్రీరాంపూర్ బొగ్గుబావులను ప్రైవేట్‌పరం చేశారని అన్నారు. 2000 సంవత్సరంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపడు కెఎల్ మహేందర్‌గారు అధ్యక్షులుగా ఉండి ఆయన చొరవతో లాభాలలో 10 శాతం సాధించామని, ఇప్పుడు అది 33 శాతం వచ్చే వరకు ఎఐటియుసి పోరాట ఫలితమని అన్నారు. 80 ఏండ్ల చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికుల కోసం ఇదే పోరాటం కొనసాగిస్తుందని కూనంనేని అన్నారు. సిఎండిపై విచారణ చేపట్టాలని గత బిఆర్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. వారికి కేవలం రూ.2 నుంచి రూ.3 వేల పెన్షన్ మాత్రమే వస్తుందని వివరించారు. సంస్థకు వచ్చిన పూర్తి లాభాల్లో కొంత భవిష్యత్ ప్రణాళిక నిమిత్తం నిధులను తీసిపెట్టామని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని, కానీ గత ప్రభుత్వం ఈ విషయాన్ని కూడా చెప్పలేదన్నారు. ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్న 30వేల కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని, రేషన్ కార్డులతో పాటు ఇంటి సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొడుకుకు ఉద్యోగం ఉన్నదనే నెపంతో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ ఇవ్వడం లేదని, వారికి కేవలం రూ.2 నుంచి రూ.3 వేల పెన్షన్ మాత్రమే వస్తుందని వివరించారు.

**బిఆర్ఎస్ హయాంలో పూర్తి వాటాలు పంచారా?**
**: సీతారామయ్య**

సింగరేణిలో గు ర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ అధ్యక్షుడు సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను కార్మికులకు గత బిఆర్ ప్రభుత్వం పూర్తిగా పంపిణీ చేసి ఉంటే, తాము కూడా ప్రస్తుత లాభాలను పూర్తిగా కార్మికుల పంపిణీ చేసే బాధ్యతను తీసుకుంటామని, అలా చేయకపోతే బిఆర్ ఏమి బాధ్యత తీసుకుంటుందని నిలదీశారు. సింగరేణి గుర్తింపు సంఘంగా ఎఐటియుసికి మంచి ఆదరణ లభిస్తుంటే, చూసి ఓర్వలేకనే కెటిఆర్ రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచినందుకే కొత్తగా ఈసారి కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల వాటాను పంపిణీ చేపిస్తున్నామని వివరించారు. కార్మికుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ లేదని, పార్లమెంట్ మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాల రద్దు బిల్లుకు బిఆర్ మద్దతునిచ్చిందని సీతారామయ్య గుర్తు చేశారు.

**'హైడ్రా' శ్వేతపత్రం విడుదల చేయండి** ..చెరువులు, ప్రభుత్వ భూములపై సర్వే చేపట్టి, ఇందులో పేదలు, పెద్దల నిర్మాణాలు, పట్టాలు ఉన్నవారు ఎంత మంది ఉన్నారో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంలో ఒక పాలసీని తీసుకురావాలన్నారు. హైడ్రాతో చిన్నవారు బలికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూముల వద్ద పేదలు ఇండ్లు వేసుకున్నారని, వారు ఆ భూములపై లేకపోతే కబ్జాకు గురయ్యేవని వివరించారు. ప్రభుత్వ పట్టాలు పొందిన వారు కూడా ప్రస్తుతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. కొన్ని చెరువులను పూడ్చి పేదలకు విక్రయించారని, ఎంఆర్ నుంచి సర్టిఫికెట్ కూడా తీసుకున్నారని, అటువంటి పేదల నుంచి డబ్బులు తీసుకుని కొనుగోలు చేశారని, 80 శాతం మంది పేదలపైన వేటు పడుతుందని ,వారు బాధపడుతున్నారని తెలిపారు. బ్యాంక్ అప్పులతో ఇళ్లు తీసుకున్నారని, ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీలంకలో మార్క్సిస్ట్ జనతా విముక్తి పేరమూన పార్టీ నాయకుడు అనుర కుమార దిసనాయకే ఆ దశ అధ్యక్షునిగా ఎన్నికయ్యారని, నేపాల్ కమ్యూనిస్టు పార్టీ జర్మనీ, జపాన్ దేశాల్లో కూడా కమ్యూనిస్టు పార్టీ గెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందరూ ముందుకొచ్చి,ప్రజలకు విశ్వాసం కలిపిస్తే ఇక్కడా పత్ర్యామ్యాయ శక్తి ఎదిగే అవకాశం ఉన్నదని కూనంనేని తెలిపారు.

# పచ్చదనం - పరిశుభ్రతలో గ్రామ కార్యదర్శులదే కీలక పాత్ర..!



## కమాన్ పూర్ ఎంపీడీవో లలిత

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** పచ్చదనం – పరిశుభ్రతలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాల్సిన బాధ్యత ఉందని కమాన్ పూర్ ఎంపీడీవో లలిత అన్నారు. కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రామ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రతతో ఉంచాలని, మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటిలో క్లోరినేషన్ చేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పాగింగ్ చేయాలన్నారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులను ప్రణాళిక పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో కాట భాస్కర్, ఉపాధి హామీ ఏపీవో లావణ్య, గ్రామ కార్యదర్శులు ములుమూరి తిరుపతి, బచ్చల ప్రసాద్, జంజర్ల అమల, రామ్మోహన్, అమీనా భాను, కుమార్, అంబటి శంకర్ ,సాయి శ్రీ. ప్రవళిక,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు జంగ పల్లి అజయ్ ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేయడం జరిగింది. బిజెపి సభ్యత్వంలో భాగంగా కమాన్ పూర్ మండలం పేర పల్లి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చందు పట్ల సునీల్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు చాలామంది బిజెపి సభ్యత్వాన్ని స్వీకరించారు అలాగే ఈ కార్యక్రమం మరి కొన్ని రోజులు కొనసాగుతుందని చాలామంది యువకులు మహిళలు రైతులు అందరు కూడా బిజెపి సభ్యత్వం తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి గారు అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజక సభ్యత్వ ఇంచార్జ్ మచ్చ గిరి రాము, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, కమాన్ పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు కొయ్యడ సతీష్, మల్లరపు అరుణ్ కుమార్, అరకటి ఓంకార్,అగ్గి శ్రావణ్, పోలు దాసరి లక్ష్మణ్, బుర్ర శ్రీకాంత్, నాగ రాజు,రాహులు,సాయి,గట్టు శ్రీనివాస్ , జంగ పల్లి శేఖర్,రామకృష్ణ పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజామార్గం

**28న జాతీయ లోక్ అదాలత్**

**కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**

**లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.**

**: పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రాజీమార్గమే రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. ఈ మేరకు బుధవారం సిపి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 28వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# నూతన గ్రామపంచాయతీ ఎన్కేపల్లిలో మొదటి గ్రామసభ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికొడ్ మండల పరిధిలోని ఔరంగ నగర్ గ్రామ పంచాయతీ నుండి నూతన పంచాయితీగా ఎన్కపల్లి ఏర్పడింది. ఈ సందర్భంగా మొదటిసారిగా ఎన్కపల్లి గ్రామంలో కార్యదర్శి సునీల్ కుమార్ ,స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున తెలిపారు.గ్రామ సభ అనంతరం గత ప్రభుత్వంలో చేసిన పల్లె ప్రకృతి వనం,వైకుంఠధామం,డంపింగ్ యార్డ్ పనులను పరిశలించారు.గ్రామ సభలో సిసి రోడ్ల నిర్మాణం పనులు,నూతన పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది.అలాగే త్వరలోనే ప్రభుత్వం ఆమోదం తెలిపి గెజిట్ విడుదల చేయడంతో పాటు పంచాయతీకి నిధులు విడుదల కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామాన్ని విడుతల వారిగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు అన్నారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ నాగార్జున మాజీ సర్పంచ్ అలీముద్దీన్,ఈశ్వరయ్య వీరేందర్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల పెంపకం పై రైతులకు అవగాహన

**అగ్నిధారన్యూస్, ధర్మసాగర్:** రైతులకు అదనపు ఆదాయం రావడం కోసం పుట్టగొడుగుల పెంపకం పై విశ్వవిద్యాలయ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని సాయి పేట గ్రామంలో శ్రీ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పాఠశాల విద్యార్థుల బృందం సాయిపేట వాసులకు పుట్టగొడుగుల పెంపకంపై ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం లో భాగంగా స్థానిక రైతులకు స్థిరమైన వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యం అని తెలిపారు.గ్రామంలోని కమ్యూనిటీ సెంటర్ వద్ద పుట్టగొడుగుల పెంపకం ప్రయోజనాలు, మెళుకువలు గురించి ఆసక్తి ఉన్న రైతులకు విద్యార్థులు సాగు మెలకువలను వివరించారు.చాలా వరకు రైతులకు పుట్టగొడుగుల లాభదాయక, పోషక విలువల గురించి తెలియదని విద్యార్థులు తెలిపారు.సమాజానికి వారి ఆదాయం ఆహార భద్రతను మెరుగుపరచగల జ్ఞానంతో సాధికారత కల్పించడమే మా లక్ష్యం అని అన్నారు. సబ్‌స్ట్రేట్‌ల తయారీ, టీకాలు వేసే పద్ధతి, సరైన హార్వెస్టింగ్ పద్ధతుల గురించి రైతులకు విద్యార్థులు వివరించారు. రైతులు తమ పంట పొలాల్లో పుట్టగొడుగులను ప్రారంభించడానికి సమాచార సామగ్రి, స్టార్టర్ కిట్‌లను కూడా పంపిణీ చేశారు. రైతులు మాట్లాడుతూ.. విద్యార్థులు పుట్టగొడుగుల పెంపకం గురించి తెలియజేయడం గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం మండల ఎంఈఓ నియామకం..

**అగ్ని ధారా న్యూస్, భీమారం మండలం, సెప్టెంబర్ 25:** గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా భీమారం మండలానికి మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మండల విద్యాధికారి (ఎంఈఓ) పోస్టును కేటాయించింది. తెలంగాణ విద్యాశాఖ అధికారికంగా ఉమ్మడి మేడిపల్లి మండలం నుండి భీమారం మండలంను వేరు చేయడంతో భీమారం మండలానికి మొట్ట మొదటి మండల విద్యాధికారిగా (ఎఫ్ఎసి) మన్నెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఎఫ్ఎసి నియమించబడ్డ మధుసూదన్ రెడ్డి ని మన్నెగూడెం గ్రామానికి చెందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం తోగిటి జగదీశ్వర్, దాసరి పరంధామ్, చిలువేరి శంకర్ శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం తోగిటి జగదీశ్వర్ మాట్లాడుతూ మన్నెగూడెం గ్రామ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ గా నియమించబడడం చాలా శంతోషకరమని, వారు మన మండలంలో ఉన్న పాఠశాలలను ఉన్నత స్థాయిలో ఉంచాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు ఉన్నతమైన విద్య అందేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రాల హరి కృష్ణ, లక్ష్మీనారాయణ గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన విద్యాధికారిగా రాజునాయక్
## మహమ్మదాబాద్ మండల్





**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి సన్మానం :మహమ్మదాబాద్ మండల నూతన విద్యాధికారిగా రాజు నాయక్ బుధవారంబాధ్యతలు స్వీకరించారు.గతంలో పని చేసిన వెంకటయ్య మేడ్చల్ జిల్లా శేరిలింగంపల్లి కి బదిలీపై వెళ్ళరు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రాజునాయక్ ను పి ఆర్ టి యు టి ఎస్ మహమ్మదాబాద్ సంగం ఆధ్వర్యంలో బుధవారం స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు బీజం భీంరెడ్డి,ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసులు,జిల్లా అస్సోసియేట్ అధ్యక్షులు గీత, విజయకుమార్ గౌడు ,మండల కార్యవర్గ సభ్యులు నర్సిములు,రమేష్,వనజలత, మంజుల,కాంప్లెక్స్ ఎచ్ ఎం వెంకటేశ్వర్లు,ఎం ఎన్ ఒ సురేందర్ రెడ్డి, సంఘ ఉపా ధ్యాయుని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎం ఈ ఓ రాజు నాయక్ మాట్లాడుతూ పాఠ శాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడే ల, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో సమార్థ్యలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

# గండీడ్ మండల నూతన ఇంచార్జి ఎం ఈ ఓ గా జనార్ధన్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండిడ్:** గండీడ్ మండల నూతన ఇంచార్జ్ ఎంఈఓ గా జనార్ధన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పి.ఆర్.టి. యు అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్య, యు.టి.ఎఫ్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గోవిందు, యు.టి.ఎఫ్ నాయకులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రారం జనార్ధన్ ను బుధవారం కాంప్లెక్స్ మీటింగ్ వచ్చిన మండల స్థాయి ఉపాధ్యాయులు అందరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎంఈవో గా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు విద్యా బోధన చేసి వారి ప్రమాణాలు పెంచేందుకు కృషి చేద్దాం అన్నారు. కార్యక్రమంలో పి.ఆర్.టి యు,మండల అధ్యక్షుడు ఎ. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి. కృష్ణయ్య,యు. టి.ఎఫ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవిందు, సల్కర్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ కె.వేంకటేశ్వర రావు(కె.వి.రావు)ను అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో పాటు ఏరియాలోని వివిధ గనులు,విభాగ అధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.వేంకటేశ్వర రావు సింగరేణి సంస్థలో సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ హెూదాలలో వివిధ గనులు,విభాగాలలో విధే యతతో,అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాల తో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఓసిపి వన్ ఎన్.రాధాక్రిష్ణ,ఫైనాన్స్ ఎ.జి.ఎం పి.శ్రీనివాసులు,ఎస్వోటుజీ.ఎం లు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఓసిపి టూ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.వెంకట రమణ, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్ తోపాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు





## - ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** రానున్న కొద్ది సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్స్యూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఈ ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. బుధవారం నాడు మాసబ్ ట్యాంక్ లోని ఫైన్ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బిఎస్ ఐ ఎస్ (బి ఎఫ్ ఎస్ ఐ-బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్స్యూరెన్స్) నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రసంగించారు.గత పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుర్తించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులు, యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని శ్రీధర్ బాబు తెలిపారు. 5-6 నెలల పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రమించి ఈ శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసిందని వెల్లడించారు.

ఇంజనీరింగ్, ఐఐటీ, మెడిసిన్ లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగానే ఉన్నా బిఎ, బికాం, బిఎస్సీ లాంటి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు.వీరితో పాటు ఇంజనీరింగ్ చదివిన అవకాశాలు దక్కని వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్య శిక్షణ కోర్సుకు రూపల్పన చేసినట్లు వివరించారు.తాను ఎక్విప్ (%జూఖపూర్రా%) అనే సాంకేతిక శిక్షణ అందించే సంస్థను సంప్రదించినప్పుడు వారు సానుకూలంగా స్పందించడం ఉత్సాహాన్నిచ్చిందని వెల్లడించారు. సామాజిక బాధ్యత కింద ఎక్విప్ రూ.2.5 కోట్ల వ్యయంతో ఏటా పదివేల మందికి ఉచితంగా ట్రెయినింగ్ ఇవ్వడానికి ముందు కొచ్చిందని తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సుల ఆఖరి సంవత్సరంలో ఆరు నెలలపాటు క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడానికి పలు బ్యాంకింగ్, ఫైనాన్స్ , ఇన్స్యూరెన్సు సంస్థలు సంసిద్ధత తెలిపాయని వెల్లడించారు. దీని వల్ల చదువ పూర్తయి డిగ్రి పట్టా చేతికి అందిన వెంటనే ఉద్యోగావకాశాలు దొరుకుతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి మార్గాలను అందిపుచ్చుకోవాలని శ్రీధర్ బాబు హితవు చెప్పారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలో పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు చందు పట్ల సునీల్ రెడ్డి పలు కుటుంబాలను పరామర్శించారు. కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో బిజెపి కమాన్ పూర్ ఉపాధ్యక్షులు బుద్ధార్తి శ్రీనివాస్ తల్లి ఇటీవల చనిపోయారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలోని వార్డ్ మెంబర్ పోతుల కుమార్ తండ్రి ఇటీవల చనిపోయారు. ఈ రెండు కుటుంబాలను సునీల్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ లో నివసిస్తున్న లక్ష్మమ్మ అనారోగ్య%శీ% తో భాద పడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు, ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కృష్ణయ్య, రాజు, అల్లజీ, శ్రీను ,కేశవులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



## మున్సిపాల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని సంజాపూర్ లో నివసిస్తున్న లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న ఎడ్మ సత్యం వారి పార్థిహ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుని దహన సంస్కారాలకు ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మునిసిపల్ ఛైర్మన్ ఏడ్మ సత్యం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, రాజు, బాలచంద్రయ్య, శీను, బక్కయ్య, బిఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి, రఘు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలు వైద్య ఆరోగ్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

## ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని చెన్నరం గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 171మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి రమేష్ నాయక్, మాల్య నాయక్, నరసింహ, ఆనంద్, రాములు, రాజు నాయక్, శంకర్ నాయక్, బుచ్చిరెడ్డి, చిన్న ఈదపురెడ్డి, చందు నాయక్, శ్రీశైలం, మల్లేష్, నరేష్ నాయక్, ఏం మల్లయ్య, ఎన్ మల్లయ్య, గ్రామ కార్యదర్శి రాజు నాయక్, జి మహేష్, వై మల్లయ్య, జి నరసింహ, కృష్ణమ చరి, సత్యనరి, అర్షత్, లింగారెడ్డి, ఆశా వర్కర్లు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులపై స్పందించండి

## రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న బిల్లుల విషయమై భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను హైదరాబాద్ బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు ఆయనను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 2019 - 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిధిలో అప్పటి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు - మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా



తీర్చిదిద్దడం జరిగిందని ఎమ్మెల్యేకు తెలియజేసినట్లు సంఘం అధ్యక్షుడు తెలియజేసారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి ఏడు నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందక 12,769 గ్రామపంచాయతీ సర్పంచుల యొక్క బాధలు వెలకట్టలేనివని అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది పడుతున్న బాధలు మరియు గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ప్రతిపక్ష నేతకు వివరించినట్లు తెలిపారు.గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యంగా ఉందని,ఇట్టి విషయాన్ని గవర్నర్ కి వివరించినట్లు సంఘం నేతలు తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు మరియు పారిశుధ్య కార్మికుల వేతనాలు మొత్తం వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సర్పంచులకు న్యాయం జరిగే వరకు మద్దతిస్తామని ఈటల హామీ ఇచ్చినట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ముధోల్ రాజేందర్, మాట్ల మధు,తోటకురి బీరప్ప,పంబ కరుణాకర్,సముద్రాల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన దయాల్ జయంతి వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోనీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిత్ దీన దయాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, వారి త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. నమ్మిన సిద్ధాంతం కోసం అకుంఠిత దీక్షతో ఏక్ నిషాన్ ఏక్ ప్రధాన్ ఏక్ విధానాన్ని సిద్ధాంతం ని కాశ్మీర్ 370 ఆర్టికల్ మొదట్లోనే వ్యతిరేకించిన వ్యక్తి జనసంఘ నుంచి భారతీయ జనతా పార్టీ వరకు ఆయన చూపిన మార్గాన్ని మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీనడుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి నాయకులు సురేందర్ వివేకానంద ,నరేష్ గౌడ్, బాబి దేవ్, తదితరులు పాల్గొన్నారు.




# కె జి వి బి లో ఖాళీ పోస్ట్ ల భర్తీ

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా విద్యా అధికారి మరియు ఎక్స్-అఫిషియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం, సమగ్ర సవరణలశాఖ వారు కేజీబీవీ లోని 2024 ఖాళీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు బుధవారము ఒక ప్రకటన తెలిపారు. రాష్ట్ర స్కీమ్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ 2024 సంవత్సరాలలో సృష్టించిన ఖాళీలను కేజీబీవీ పోస్టుల కోసం 2023 సంవత్సరంలో ఆన్లైన్ పరీక్ష ద్వారా భర్తీ చేయడానికి ఎంపిక చేయబడినా వరుసగా ఖాళీల సంఖ్య, స్పెషల్ ఆఫీసర్ (2), సి ఆర్ టీ లు (8) ఖాళీలు ఉన్నాయి. , నిర్మాణ సంబంధిత కేజీబీవీ లో పీ జీ సీ అర్ టీ (4) మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (1). ఈ కార్యాలయ వివరాలకొరకు https://deowanaparthy.weebly.com/ చూసుకోవాలని తెలిపారు. మరియు జిల్లా కార్యాలయం మరియు వెబ్సైట్లో నిర్వహించబడే 1:3 ప్రకారం కేటగిరి వైజ్ రోస్టర్ కమ్ మెరిట్ తాత్కాలిక జాబితా ఉంటుందని.కాబట్టి, ఈ పోస్టులను పూరించడానికి, మెరిట్-కామ్ రోస్టర్ ప్రకారం, ఉత్తీర్ణులైన జాబితా నుండి అభ్యర్థులను 27.09.2024 ఉదయం సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం హాజరుకావాలని వారు తెలిపారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం



భాజపా మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా అన్నారు.పెద్దమందడి మండలం చీకరు చెట్టు తాండ లో గ్రామ బిజెపి అధ్యక్షుడు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కల్గిన పార్టీ బిజెపి అన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణం లో పండిత్ దీన్ దయాల్ జయంతిని భాజపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము మాట్లాడుతూ మానవతావాదాన్ని ప్రవచించి బిజెపికి పునాదులు వేసిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలను కొనియాడారు ఆయన చూపిన మార్గంలో కార్యకర్తలు నడవాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు నారాయణ, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పెద్దిరాజు పాల్గొన్నారు

# యోగా పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూ....

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా బోధకుల పోస్టుల భర్తీలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 90 పోస్టులను భర్తీ చేయనున్నట్లు పెద్దపల్లి ఆయుష్ శాఖ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ అరుణ,పెద్దపల్లి డిపిఎం విద్య సాగర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 842 యోగ బోధకుల పోస్టులను భర్తీ చేయనుండగా అందులో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో 90 పోస్టులను భర్తీ చేయనున్నట్లు వారు చెప్పారు.కరీంనగర్లో 15 మంది పురుష అభ్యర్థులు 15 మంది స్త్రీలు ,పెద్దపల్లి జిల్లాలో లో 10 మంది పురుషులు 10 మంది స్త్రీలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 మంది పురుషులు 8 మంది స్త్రీలు జగిత్యాల జిల్లాలో 12 మంది పురుషులు 12 మంది స్త్రీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.పురుష బోధకులు నెలకు కనీసం 32 యోగా తరగతులను, స్త్రీ బోధకులు కనీసం 20 యోగా తరగతులకు హాజరు కావాలన్నారు.పురుష యోగ బోధకులకు ఒక తరగతికి 250 చొప్పున 8వేల రూపాయలు స్త్రీ యోగా బోధకులకు 5 వేలు పారితోషకం ఉంటుందన్నారు.ఈ పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూను కరీంనగర్ రామనగర్ లోని ఆయుష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఈనెల 28 శనివారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ పోస్టులకు కనీస అర్హత పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ తో పాటు మినిమం ఆరు నెలల యోగా సర్టిఫికెట్ ఉండాలని , అభ్యర్థులు 45 సంవత్సరంలోపు ఉండి యోగా నైపుణ్యాన్ని కలిగి ఉండాలని వారు చెప్పారు .పోస్టులు పార్ట్ టైం విధానంలో భర్తీ చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరు అందిస్తాం





ఇరిగేషన్ శాఖ మంత్రిఉత్తమ కుమార్ రెడ్డి.

**అగ్నిధారన్యూస్, వనపర్తి జిల్లా:** ఉమ్మడి పాలమూరు జిల్లా లోని ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశంలో పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు అందిస్తామని బుధవారం ఆయన అన్నారు.వనపర్తి జిల్లాలోని శంకర సముద్రం పునరావాస సమస్యలు తీర్చి రిజర్వాయరు పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం ఆయన అన్నారు. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకొని వారం రోజుల్లో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా వనపర్తి జిల్లా కలెక్టరు ను ఆదేశించిన రాష్ట్ర నీటి పారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్ గాంధీ భీమా, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్ సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సంబంధిత శాసన సభ్యులతో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారు. అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్ ను పరిశీలించారు.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనస భ్యులు జి . మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి కొత్తకోట హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికి శంకర సముద్రం రిజర్వాయర్ ను చూపించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకర సముద్రం రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించవచ్చుని, కానీ చిన్న చిన్న సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్ లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్ లో కానాయపల్లి పునరావాస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావాసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు . దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి వివరిస్తూ పునరావాస కేంద్రానికి 75 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని అదేవిధంగా ఆనకట్టకు మరో 10 కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం రిజర్వాయర్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా లోని పురోగతిలో ఉన్న, పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టు లను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీ టి ఎత్తిపోతల పథకం లోని శంకర సముద్రం పునరావాస సమస్యలను పరిష్కరిస్తామనీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి పునరావాస కేంద్ర ఏర్పాటుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి ఎంత నిధులు ఖర్చు చేస్తే అదనంగా ఎంత ఆయకట్టు కు సాగునీరు అందించగలం అనేది పూర్తి నివేదికలను సిద్ధం చేసి వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నీ ఆదేశించారు. నివేదికలు అందిన వెనువెంటనే నిధులను మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సి (జనరల్) అనీల్ కుమార్, ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ కేశవ్ రావు, మధుసూదన్ రెడ్డి, డీ.ఈ ఎల్ల స్వామీ, ఏ.ఈ అఖిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 16 వ తేదీ నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఆదేశాల మేరకు ఎస్వోటు జి.యం జి.రఘుపతి,ఏరియా పర్యావరణ,పర్సనల్, సివిల్,ఆటవీ విభాగాల అధికారులతో కలిసి సెంటినరీ కాలనీలోని మార్కెట్ యార్డు,బస్ స్టేషన్,పార్క్, జి.యం.కార్యాలయ పరిసరాలను సందర్శించి పరిశీలించారు.తదుపరి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రదేశాలలో పరిశుభ్రత కోసం రూపొందించాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,సివిల్ విభాగాధిపతి పి.రాజేంద్రప్రసాద్, డి.పి.ఎం.గుర్రం శ్రీహరి, అటవీ అధికారి బి.కళ్యాణ్,సూపర్ వైజర్ యాకూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# భాషాసామర్థ్యాల సాధనకు కృషి చేయాలి....

**అగ్ని దారా న్యూస్ ,మేడిపల్లి మండలం, సెప్టెంబర్ 25:** విద్యార్థినీ విద్యార్థులు ధారాళంగా చదవడం, చదివిన దానిని అర్థం చేసుకోవడం, స్వీయ రచన చేయగల్గడం వంటి భాషా సామర్థ్యాల సాధనకు తెలుగు భాషోపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ సూచించారు.బుధవారం రోజున రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థిని విద్యార్థిలో కనీస అభ్యసన స్థాయిలను పెంపొందే విధంగా ఉపాధ్యాయులు శాయాశక్తులా శ్రమించాలని కోరారు.ఈ సమావేశం లో మేడిపల్లి మండల విద్యాధికారి కె లలిత, తెలుగు రిసోర్స్ పర్సన్ చెరుకు మహేశ్వర శర్మ, మోతుకుల నారాయణ గౌడ్, సి ఆర్ పి రాధ, భాషోపాధ్యాయులు రాజేందర్, గంగరాజం ,జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత




ప్రదేశం ఏదైనా పట్టుకొచ్చే పని మాదే... అంటున్న జగదేవపూర్ పోలీసులు.

**అగ్నిధారన్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా )** జగదేవపూర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను జగదేవపూర్ పోలీసులు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అందజేశారు. జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ గ్రామానికి చెందిన సంగం నరేష్ అనే అతను ఈ నెల 12 వ తేదీ నాడు తన బైక్ పై భువనగిరి నుండి రాయపోల్ కి వస్తుండగా మార్గమధ్యలో జగదేవపూర్ లో తన ఒప్పో ఏ 78 5జి సెల్ ఫోనును పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సాంకేతిక విభాగంకి చెందిన కానిస్టేబుల్ జి. నాగరాజ్ సి.ఇ.ఐ.ఆర్. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోనును ఒడిషా నుండి తెప్పించాడు.అట్టి ఫోన్ ను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవపూర్ పోలీస్ స్టేషన్ కి పిలిపించి సెల్ ఫోన్ ను ఏ.యస్.ఐ సుభాష్ చేతుల మీద అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్ ఇతర వివరాలు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి సహాయం



ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా పెట్టమల మాల చంద్రమ్మ భర్త బాలయ్య (మహేష్ ) ఇంటి నిర్మాణాల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా ఇటుకను అందజేయడం ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్, కావాలి కృష్ణ, ముకురాల ఆంజనేయులు గౌడ్, నాగేష్ యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గంలో ముగ్గురు ఎంఈవోలు

**అగ్నిధారన్యూస్ (గోదావరిఖని)** రామగుండం నియోజకవర్గం లో మొదటిసారిగా మూడు మండలాలకు ముగ్గురు ఎంఈఓ లను నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామగుండం ఎంఈఓ గడ్డం చంద్రయ్య ,అంతర్గాం మండల్ ఎంఈఓ గా ఏకాంబరం, పాలకుర్తి మండల్ ఎంఈఓ గా టి విమలను నియమించారు.

# కామ్రేడ్ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకం



సిపిఐ నాయకులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు, జిల్లా నేతలు అన్నారు.ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీరామ్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి శ్రీహరి, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ అన్నారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో కామ్రేడ్ ఏబీ బర్ధన్ జయంతి ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహారాష్ట్ర నాగపూర్ లో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరారు అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారన్నారు. అసెంబ్లీలో పేదలు, కార్మికులు,రైతుల గొంతుక అయ్యారన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా సిపిఐ సరైన దిశలో నడిపించారని, త్వరలో సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ దినం జరుపుకోబోతోందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, నాలుగేళ్లు జైలు శిక్ష అనుభవించారని, రెండేళ్లు అజ్ఞాత జీవితం గడిపిన పోరాటయోధుడు వర్ధన్ అని కొనియాడారు. ఆయన నిరాడంబర అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన మరణించిన రోజు ఐదు జతల బట్టలు, రెండు జతల బూట్లు, 150 పుస్తకాలు మాత్రమే ఉన్నాయన్నారు. కమ్యూనిస్టుగా ఆయన ఆదర్శ జీవితం అందరికీ మార్గదర్శకం కావాలన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చంద్రయ్య,కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, సీఎన్ శెట్టికుతుబ్, ఎత్తం మహేష్, విష్ణు, చందు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల వారోత్సవాలు



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :**అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని నేటి నుండి వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.నేడు కలెక్టర్ ఆదర్శ్ సురభి తన కార్యాలయంలో వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ విడుదల చేస్తారని, 26న వృద్ధాశ్రమాలలో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు,27న వాకథాన్ ర్యాలీ,28 న తల్లిదండ్రుల పోషణ సంక్షేమ చట్టం-2007 అవగాహన, ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14 567 పై అవగాహన సదస్సు, 30న అంగన్వాడి కేంద్రాలు పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ ఒకటిన జిల్లాస్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో ముగుస్తుందని వివరించారు.వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ బుధవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుండి అక్టోబర్ 1 వరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, అరుంధతి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు



**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్, సెప్టెంబర్ 25** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో అండర్- 14 బాలికలు మొదటి బహుమతి, అండర్- 14 బాలురు మొదటి బహుమతి, అండర్-17 బాలురు మొదటి బహుమతి, అండర్-17 బాలికలు రెండవ బహుమతి సాధించారు. అలాగే కబడ్డీ కబడ్డీ పోటీలలో అండర్-14 బాలికలు రెండవ బహుమతి,అండర్ -14 బాలురు మొదటి బహుమతి,అండర్ -17 బాలురు మొదటి బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం





రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ బంగి అనిల్ కుమార్ తో కలసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకా%శీ%క్షిస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయించి అనేక ప్రోత్సాహకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని అన్నారు. కుటీర పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక మహిళలు , స్వశక్తి మహిళలు ముందుకువస్తే ప్రభుత్వ పథకాల ద్వారా వారు వ్యాపారంలో నిలదొక్కుకునేందుకు సహకారం అంది%శీ%చడం జరుగు తుందని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి సహకారం అందించడానికి పట్టణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఏర్పా టు చేసిన మెప్మా విభాగం కృషి చేయాలని కోరారు. తనకు కేటాయించిన డివిజన్ లో ని మహిళా సంఘాలకు ఇటీవల రూ 50 లక్షల వరకు బ్యాంక్ లి%శీ%కేజీ మంజూరు కావడానికి కృషి చేసిన సి ఎల్ ఆర్ పి కవితను అభినందించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి విజయా రాణి క్యాం టీన్ నిర్వాహకులు పదిహేడవ డివిజన్ కు చెందిన సంతోషి మా త స్లమ్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులు సుహాసిని , దీపిక , రాధలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని స్వయం ఉపాధి పొందడానికి యూనిట్ల స్థాపనకై మ హిళలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , నగర పా లక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఇ ఇ రామన్ , డి ఇ లు జమీల్ , హన్మంతు నాయక్ , ఆర్ ఐ శంకర్ రావు , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు శ్వేత , స్వరూప , స్వప్న , సి ఎల్ . ఆర్ . పి కవిత , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవలు వినియోగించుకోవాలి






జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
గణనీయంగా మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు.
జిల్లా ఆసుపత్రిని 150 పడకలకు విస్తరించేందుకు కృషి.
అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, సెప్టెంబర్ -25:** రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు , వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తొ కలిసి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డి.ఈ.ఐ.సి., ఏసీ పేయింగ్ రూం లు,ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , ఆస్పత్రిలో నేడు ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు . మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో పోలీసు ఔట్ పోస్టు, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. గత 3 నెలలుగా జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పనితీరు గణనీయంగా మెరుగైందని, ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శక్తుల చికిత్సలు, ఓపి సేవలు, డయాగ్నిస్టిక్ హబ్ ద్వారా పరీక్షల నిర్వహణ వంటివి పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎంసిహెచ్ లో గర్భిణుల కోసం టిఫా స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలో సంక్లిష్టమైన క్షత్రియ చికిత్సలు చేయడానికి సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు ఉన్నారని, దంతాలకు కావిటి ఫీలింగ్, రూట్ కెనాల్ సర్జరీ నిర్వహణ జరుగుతుందని, కంటి శస్త్ర చికిత్సల పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించే దిశగా వైద్యులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రికి పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాలేదు... వడ్డీలు కట్టండి




**హైదరాబాద్ :** తెలంగాణలో చాలామంది రైతులు దిక్కుతొచని పరిస్థితుల్లో ఉన్నారు. ఓవైపు ప్రభుత్వం రుణమాఫీ చేశామని.. చేస్తామని చెబుతోంది. మరోవైపు రుణ మాఫీ కాలేదు.. వడ్డీలు చెల్లించాలని బ్యాంకులు, సహకార సంఘాలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు రోడ్డెక్కుతున్నారు. బ్యాంకుల ముందు ఇంకా బారులు తీరుతున్నారు.పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఆగస్టు నెలాఖరులోగా రుణమాఫీ పూర్తవుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని మంత్రులు స్పష్టం చేశారు. కానీ.. ప్రభుత్వం చెప్పిన గడువు ముగిసి నెల రోజులు గడుస్తున్నా.. సంపూర్ణ రుణ మాఫీ కాలేదు.జులై 18న అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.1 లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేశారు. వడ్డీతో పాటు.. లక్ష వరకు ఉన్న రుణం డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. జులై 31వ తేదీ నుంచి రూ.1.50 లక్షల రుణం ఉన్న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. జులై 31 వరకు మొత్తం 18 లక్షలకు పైగా రైతులకు లబ్ధి చేకూరిందని వివరాలు వెల్లడించింది.రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు తీసుకున్న రుణాలను ఆగస్టు 14 తేదీలోపు మాఫీ చేస్తామని ప్రకటించింది. దీనికి సంబంధించి రుణమాఫీ లిస్ట్ అధికారులు విడుదల చేశారు. కానీ.. అసలు సమస్య ఇక్కడే మొదలైంది. లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు ఇంకా మాఫీ కాలేదు. దీంతో రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికీ వేలాది మంది రైతులకు సంపూర్ణ రుణమాఫీ కాలేదు. తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించాలని బ్యాంకులు, సహకార సంఘాలు రైతులపై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో రైతులు బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తాజాగా.. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో రుణమాఫీ కాలేదని రైతన్నలు రోడ్డెక్కి ఆందోళన చేశారు. రుణమాఫీ కాలేదని, కొత్త రుణాల మంజూరులో బ్యాంకర్లు అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్బీఐ బ్యాంకు ముందు రోడ్డుపై బైఠాయించారు.గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని.. ఆందోళన చెందవద్దని సూచించారు. కొన్ని సాంకేతిక కారణాలతో రుణ మాఫీ కాలేదని.. త్వరలోనే సమస్యలు పరిష్కరించి రుణ మాఫీ చేస్తామని చెప్పారు. మంత్రులు ఈ మాట చెప్పి 20 రోజులు గడుస్తోంది. అయినా రుణ మాఫీ కాలేదు. దీంతో రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com